సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

సోమవారం | 8 జనవరి 2024 | పేజీలు 8

# లంచాలు లేవు, జన్మభూమి కమిటీలు లేవు

**- రాజకీయ కక్ష సాధింపు లేదు, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి పెన్షన్**

**- శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పెంచిన పెన్షన్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ నాయకురాలు బియ్యపు పవిత్ర రెడ్డి పాల్గొన్నారు, శ్రీకాళహస్తి మండలంలో 9228 పెన్షన్లకు సంబంధించి 2.49 కోట్లు పంపిణీ. ఏర్పేడు మండలంలో 9299 పెన్షన్లకు సంబంధించి 2.59 కోట్లు పంపిణీ. శ్రీకాళహస్తి మండలం ఎంపీడీవో కార్యాలయంలో శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలంనకు సంబంధించి "వైయస్సార్ పెన్షన్ కానుక" కార్యక్రమం నిర్వహించి జగనన్న పెంచిన 3000/- పెన్షన్ను అలాగే కొత్తగా వచ్చిన పెన్షన్లను లబ్ధిదారులకు బియ్యపు మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు, అనంతరం లబ్ధిదారులు వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బియ్యపు పవిత్ర రెడ్డితో కలిసి జగనన్న కటౌట్ కు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ముందుగా అందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు. నాడు ప్రజసంకల్పయాత్రలో ఆంధ్ర రాష్ట్రలో అవ్వతాతలు పడుతున్న కష్టాలను చూసి మీ అందరికీ కోసం దశల వారీగా పెన్షన్‌ను రూ.3 వేలు చేస్తామని ఎన్నికల మిగతా 2 లో

## కుల మతాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

**- దేశంలో రూ.3 వేలు పెన్షన్ ఎక్కువ మందికి ఇస్తున్నది మన ప్రభుత్వం**

**- మండలం లో 6534 మందికి పెన్షను - ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి**



**ఎస్.ఆర్ పురం మేజర్ న్యూస్ :** అవ్వ తాతల కు ప్రతి నెల 1 వ తేదీనే ఉదయం 6 గంటల కల్లా తలుపు తట్టి గుడ్ మార్నింగ్ చెప్పి వాలంటర్లు పెన్షన్ అందజేయడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి పేర్కొన్నారు.ఆదివారం మధ్యాహ్నం ,ఎస్ ఆర్ పురం మండల కేంద్రం, నందు పండుగ వాతావరణం లో రూ.2750 నుండి రూ.3 వేలకు పెంచిన వైఎస్ఆర్ పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని తెలిపారు ఆకలితో ఉన్నవారిని,చదువురాని వారిని ఆర్థికంగా సామాజికంగా వారికి న్యాయం చేయాలన్నదే ముఖ్యమంత్రి యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. కులం చూడలా,మతం చూడాలా,పార్టీలు చూడల మాకు ఓటు వేయని వారికి కూడా అర్హత ఉంటే సంక్షేమ పథకాలు అందజేయాలన్నదే జగన్మోహన్ రెడ్డి ఉద్దేశమని తెలిపారు.. మహా పాదయాత్ర లో అన్ని వర్గాల ప్రజల కష్టలు బాధలు, అధికారం లోకి రాగానే రూ.2 వేలు నుండి రూ.3 వేల కు పెంచి పిన్షన్ల ఇస్తానని చెప్పిన మాట కు కట్టుబడి అంచెలంచెలుగా పెంచి ఈ నెల నుండి రూ.3 వేలుఇవ్వడంజరుగుతుందన్నారు. దేశంలో మూడు వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్ర ఏదైనా ఉందంటే అది మన రాష్ట్ర మని,దేశంలో ఎక్కువ మందికి పెన్షన్లు ఇస్తున్నది మన ప్రభుత్వమేనని తెలిపారు. కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలకు అర్హులైన పేదలకు ఎలాంటి రేకమెండేసన్ లేకుండా సచివాలయాల పరిధిలో వాలంటర్లు ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి మిగతా 2 లో

## శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ప్రారంభించిన

# మంత్రి పెద్దిరెడ్డి







**రాష్ట్రంలో తొలిసారిగా పుంగనూరు పరిసరాలలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ప్రారంభించడం తనకు లభించిన అదృష్టం అన్నారు. పుంగనూరు ప్రధాన రహదారి కూడలి భీమగానపల్లి వద్ద శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ ఏర్పాటుతో పుంగనూరుకు ఎంతో కీర్తి చేకూరుతుందని కొనియాడారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన బలిజ కులస్తులందరికీ అభినందనలు తెలిపారు.**

**పుంగనూరు, మేజర్ న్యూస్:**
రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సుమారు రూ.3 కోట్ల రూపాయలతో నిర్మించిన శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ విగ్రహావిష్కరణకును మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం అట్టహాసంగా ప్రారంభించారు. శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం, కాప్ రాక్స్ యూత్ సభ్యుల సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, జంగాలపల్లి శ్రీనివాసులు, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడప శేషు, టిటిడి మాజీ బోర్డు మెంబర్ పోకల అశోక్ కుమార్ లు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బలిజ సామాజిక వర్గానికి చెందిన వారు వేలాది మంది హాజరై మంత్రి పెద్దిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. మంత్రి పెద్దిరెడ్డి అడప శేషు ఎమ్మెల్యేలకు మెమెంటోలు ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రాంగణాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో తొలిసారిగా పుంగనూరు పరిసరాలలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ప్రారంభించడం తనకు లభించిన అదృష్టం అన్నారు. పుంగనూరు ప్రధాన రహదారి కూడలి భీమగానపల్లి వద్ద శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ ఏర్పాటుతో పుంగనూరుకు ఎంతో కీర్తి చేకూరుతుందని కొనియాడారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన బలిజ కులస్తులందరికీ మిగతా 2 లో

**-2014లో రుణమాఫీ పేరుతో బాబు మోసాలు**

**-కులం మతం చూడకుండా పథకాలు**

**-కరోనాతో ఆర్థిక కష్టాలు**

## ఎన్నికల హామీలను 99.5% నెరవేర్చిన

# ఘనత జగన్ దే

## : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**పుంగనూరు, మేజర్ న్యూస్:**
ఎన్నికల పాదయాత్రలో భాగంగా రాష్ట్రంలో పర్యటించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను 99.5% నెరవేర్చారని రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పుంగనూరులో బలిజ కులస్తుల సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు రుణమాఫీ పేరుతో ప్రజలను మోసగించారని మిగతా 2 లో

# సత్యవేడు పీఠం ఎవరిదో?



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్**
సత్యవేడు నియోజకవర్గం ఏర్పడ్డప్పటినుంచి ఇప్పటివరకు 13 ఎమ్మెల్యే లు తమదైన శైలిలో సేవలు అందించారు.అందులో 1962-తంబుర లకృష్ణయ్య(కాంగ్రెస్),1967-కే మునస్వామి(స్వతంత్ర పార్టీ), 1972,1978-సి దాస్ (కాంగ్రెస్), 1983-తలారి మనోహర్ (తెదేపా), 1985-ఎం సూరాజ్(తెదేపా),1989-సి దాస్(కాంగ్రెస్),1994-ఎం సూరాజ్(తెదేపా),1999-ఎన్. శివ ప్రసాద్(తెదేపా),2004-కే నారాయణ స్వామి (కాంగ్రెస్), మిగతా 2 లో

# అక్రమబాటలో... ప్రైవేటు వైద్యం

**- నిబంధనలకు విరుద్ధంగా ధనార్జనే ధ్యేయంగా, మామూళ్ల మత్తులో ఆరోగ్యశాఖ**

**- సామాన్య మధ్యతరగతి ప్రజలను నిలువునా దోపిడీ**

**- చూసి చూడనట్టుగా నిఘా సంస్థల వ్యవహారం**





**వి.కోట వైద్యం, మేజర్‌న్యూస్:** వి.కోట ప్రైవేటు ఆసుపత్రులు అమాయక ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి దోచుకుంటున్నాయి.దీనికి తోడు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చేదోడుగా నిలుస్తుండడంతో. దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది.రోగుల అమాయక తత్వమే పెట్టుబడిగా డాక్టర్లు తెగ సంపాదిస్తున్నారు.రోగి రావడమే ఆలస్యం అవసరం ఉన్నా లేకున్నా కనీసం రోగి చెయ్యి పట్టుకోకుండానే రోగం ఏమిటో అని తెలుసుకోకుండానే మలేరియా, టైఫాయిడ్,డెంగు,అని రాస్తున్నారు. సొంత డయాగ్నొస్టిక్, సొంత ఔషధ దుకాణాలు డాక్టర్లే లే పెట్టుకుని వాళ్లు దగ్గరే రక్త పరీక్షలు చేస్తూ మొండిగా వ్యవహరిస్తున్నారు.వైద్యులు మిగతా 2 లో

## చంద్రగిరి మార్కెట్ యార్డులో కొలువు దీరిన

# కొత్త పాలక వర్గం..!

**- క్లాక్ టవర్ నుంచి భారీ ర్యాలీ - కాయగూరల మాలతో యువత వినూత్న స్వాగతం - రైతుల శ్రేయస్సే జగనన్న ప్రభుత్వ లక్ష్యం: మోహిత్ రెడ్డి - అతి త్వరలో రైతు బజార్ ఏర్పాటుకు చర్యలు**



**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం ఆదివారం కొలువు దీరింది. కొత్తగా నియమితులైన పాలక వర్గం ఛైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ చేగు గోవర్ధన్ గుప్తాలతో పాటు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంకు తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిగతా 2 లో

# సత్యవేడు పీఠం ఎవరిదో?

2009–హెచ్ హేమలత(తెదేపా),2014–తలారి ఆదిత్య(తెదేపా),2019–కోనేటి ఆదిమూలం(వైఎస్ఆర్సీపీ) నుండి గెలుపొందారు.నేటి పరిస్థితులు దృష్ట్యా ప్రధాన రాజకీయ పార్టీల తీరు,తెన్నులను నియోజకవర్గప్రజలు ఎవరికి పట్టం కడుతారో వేచి చూడాలి. ప్రస్తుతం అధికార వైఎస్సార్సీపీ చేపట్టిన సంక్షేమ పథకాలు,వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ప్రజల్లో వున్న విశ్వసనీయత,వైసీపీ గెలుస్తుంది అన్న ధీమాతో వైసీపీ శ్రేణులు ఉన్నారు.ఇక పోతే ప్రధాన ప్రతిపక్షం ఐన తెదేపా,సత్యవేడు తనకు కంచుకోట అని,అధికార వైసీపీ వైఫల్యాలను జనాలకు తెలియజేసి,ఓటర్ల మనసులు గెలుచుకొని, విజయకేతనం ఎగురవేయాలని తెదేపా అవకాశం కోసం ఎదురుచూస్తుంది.తెదేపా కు మిత్ర పక్షంగా వున్న జనసేన అధికార పార్టీ బలహీనతలను, వైఫల్యాలను ఎత్తి చూపుతూ, నియోజకవర్గంలో జనసేనపార్టీ తన ఉనికిని చాటుకుంటుంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను వికసిత భారత్ సంకల్పయాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి తమ ఉనికిని చాటుకొంటూ దేశ స్థాయిలో ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసే పనిలో బీజేపీ ఉంది.ఇదిలా ఉండగా వైసీపీ శ్రేణులు,తెదేపా శ్రేణులు,బీజేపీ శ్రేణులు తమ పనులు చేసుకుంటూ తటస్థ ఓటర్ల మనసును గెలుచుకునే పనిలో నిమగ్నమాయ్యారు.ప్రజలు అవసరం ఐనప్పుడు తమ ఓటు ద్వారా తమ నిర్ణయం తెలియపరచడానికి,రాజకీయ పార్టీల పోకడలను,గమనిస్తూ రానున్న ఎన్నికలకు సిద్ధమవుతున్నారు.

### శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ప్రారంభించిన

## మంత్రి పెద్దిరెడ్డి

అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళల సంస్థ ఛైర్మన్ కొండవీటి నాగభూషణం, శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ మంజూరు శ్రీనివాసులు, నియోజకవర్గం ఇంచార్జ్ జింక వెంకట చలపతి, తిరుపతి బలిజ సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి, సంఘ ప్రతినిధులు ఆకుల గజేంద్ర, గణేష్, త్యాగరాజు, రమణ, మనోహర్, కుమార్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల హామీలను 99.5% నెరవేర్చిన

## ఘనత జగన్ దే

### : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో 600 హామీలు ఇచ్చి ఒకటి కూడా నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మోసగించడమే చంద్రబాబు మేనిఫెస్టో అని అభివర్ణించారు. జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దోచుకున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీకి ఓటు వేసిన, వేయకపోయినా కులం, మతం చూడకుండా పేదరికమే ప్రామాణికంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. కరోనా కష్టాలతో రాష్ట్రం రెండు సంవత్సరాలు ఆర్థిక కష్టాలు పడిందన్నారు. కానీ కఠోర దీక్షతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ క్యాలెండర్ లో పేర్కొన్న మేరకు సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ చేశారన్నారు. అవినీతికి తావు లేకుండా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళులా చేపట్టడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ఎల్లో మీడియాను, తెలుగుదేశం నాయకులను పెట్టుకుని రాష్ట్ర ప్రజలను మోసగించేందుకు కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. ఎల్లో మీడియా మినహా తెలుగుదేశం గెలవాలని ఎవరు కోరుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాపులకు అధిక ప్రాధాన్యత కల్పించిన ఏకైక ప్రభుత్వం వైయస్సార్సీపీ దేనని కొనియాడారు. ఈ విషయాలను కాపు కులస్తులు గమనించాలన్నారు. మాయమాటలతో ఎన్నికలకు వచ్చే వారిని నమ్మరాదన్నారు. అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, ఆరని శ్రీనివాసులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడప శేషు, టిటిడి బోర్డు మాజీ మెంబర్ పోకల అశోక్ కుమార్, కాళహస్తి ఆలయ ఛైర్మన్ మంజూరు శ్రీనివాసులు, తిరుపతి జిల్లా బలిజ సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి పాల్గొన్నారు.

### చంద్రగిరి మార్కెట్ యార్డులో కొలువు దీరిన

## కొత్త పాలక వర్గం..!

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ 2019లో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి మార్కెట్ యార్డు ఏర్పాటు చేసి చిన్నగొట్టిగల్లు, ఎర్రావారి పాళెం, చంద్రగిరి మండలాల రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అంతకు ముందు తిరుచానూరు మార్కెట్ యార్డు పరిధిలో

## మొదటి పేజీ తరువాయి

చంద్రగిరి ఉండేదని, తద్వారా రైతులకు ప్రయోజనం పెద్దగా లేదన్నారు. చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటైనప్పటి నుంచి ముచ్చటగా మూడవ పాలక వర్గం బాధ్యత తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కొత్త పాలక వర్గం బాధ్యతగా పనిచేసి రైతులకు మంచి జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి తుడా ఛైర్మన్ గా తనవంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శి కొత్త పాలక వర్గంచే ప్రమాణం చేయించారు. అనంతరం కొత్త పాలక మండలిని మోహిత్ రెడ్డి ఘనంగా సత్కరించారు.

**అతి త్వరలో రైతు బజార్ ఏర్పాటు**

చంద్రగిరి మార్కెట్ యార్డు ఆవరణలో అసంపూర్తిగా ఉన్న కట్టడాలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిల సహకారంతో పూర్తి చేయించి రైతు బజార్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని నూతన పాలకవర్గ ఛైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. అన్నదాతలు తాము పండించిన పంటలు ఉచితంగా అమ్ముకునేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి పంచాయతీ లకు డబ్బు చెల్లించి గేటు వసూలు లేకుండా చేశారని గుర్తు చేశారు.

**క్లాక్ టవర్ నుంచి భారీ ర్యాలీ**

చంద్రగిరి క్లాక్ టవర్ నుంచి మార్కెట్ యార్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నూతన పాలకవర్గ ఛైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ చేగు గోవర్ధన్ గుప్తా, ఇతర కమిటీ సభ్యులతో పాటు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పాల్గొన్నారు. చంద్రగిరి డివిజన్ పార్టీ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపేట బస్టాండ్ వద్ద కాయగూరలతో తయారు చేసిన అతి పెద్ద మాలను క్రేన్ సాయంతో వేసి సాదర స్వాగతం పలికారు.

### కుల మతాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

పారదర్శకంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.45 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు ఉన్న ఎస్సి,ఎస్టీ,బిసి,మైనారిటీల మహిళల కు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా సంవత్సరానికి రూ.18750, కాపు నేస్తం పథకం ద్వారా కాపులకు సంవత్సరానికి రూ.15వేలు, అమ్మఒడి,పెన్షన్లు,చేయూత, ఆసరా,చేదోడు రైతు బారోషా,వంటి పథకాలకు కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు జమచేయడం జరుగుతున్నదని తెలిపారు.పేదల తల రాత మార్చేసేది చదువు ఒక్కటే పిల్లలను చదివించుకుంటే వారు అన్ని రకాలుగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతారన్న విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి విద్యకు పెద్ద పీఠం వేయడం జరిగిందని, అమ్మఒడి తో పాటుగా జగనన్న కిట్ తో బుక్స్,షూస్, ,బెల్ట్, యూనిఫారం,బ్యాగ్,ఇంగ్లీష్ మీడియం విద్యా భోధన, 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో ఉన్న ట్యాబ్ ల పంపిణీ, జగనన్న విద్య,వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మన బడి నాడు నేడు ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు,కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.పేద వాళ్లకోసం తపన పడి,వారి అభివృద్ధి చేయాలన్న ఆలోచించే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ఒక్కరేనని తెలిపారు ఎస్. ఆర్. పురం మండలం లో అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ ప్రభుత్వం ద్వారా మీకు మంచి చేసిందని గ్రహించి జగన్మోహన్ రెడ్డి ఆదరించాలన్నారు. మీ అందరి ఆశీస్సులు మీ మద్దతే నా బలంని,మీ అందరికి మంచి సేవ చేసే అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి రూ.2750 నుండి రూ.3 వేలకు పెంచిన పెన్షన్లు లబ్దిదారులకు ఉప ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ బెన్నిరాజ్, యం. పి.డి.ఓ, కృష్ణ య్య , యం పి పి, సరిత జనార్ధన్ జడ్పీటిసి టి.రమణ ప్రసాద్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, మాజీ జెడ్పిటిసి గురువారెడ్డి, మండల కన్వీనర్ మనీ, మాజీ మండల కన్వీనర్ అనంతరెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు డిల్లయ్య విజయ్ బాబు దాము నాయుడు ప్రతినిధులు, కొత్త పెన్షన్లు మంజూరైన లబ్దిదారులు మండల స్థాయి అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లంచాలు లేవు, జన్మభూమి కమిటీలు లేవు

మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారు జగనన్న.అందులో భాగంగానే సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రోజే రూ.2,250కు పెంచుతూ తొలి సంతకం చేసినట్లు గుర్తుచేశారు. రూ.2,500 ,2,750, నేడు రూ.3,000కు పెంచామని తెలిపారు. నాడు పెన్షన్ తీసుకోవాలంటే లబ్ధిదారుడు మరణిస్తేనే కొత్త పెన్షన్ మంజూరు అయ్యేది కానీ నేడు అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడి గడపకు నేరుగా పెన్షన్ అందిస్తున్నారు మన జగనన్న.అందులో భాగంగా శ్రీకాళహస్తి మండలంలో 9228 పెన్షన్లకు సంబంధించి 2.49 కోట్లు అలాగే ఏర్పేడు మండలంలో 9299 పెన్షన్లకు సంబంధించి 2.59 కోట్లు "వైఎస్సార్ పెన్షన్ కానుక " అందజేస్తున్నం అన్నారు. లంచాలు లేవు,జన్మభూమి కమిటీలు లేవు, రాజకీయ కక్ష సాధింపు లేదు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడమే జగన్ అన్న ధ్యేయం.జగనన్న పేద ప్రజలకు మంచి చేస్తుంటే చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని అడ్డంకులు సృష్టిస్తూ సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారు. చంద్రబాబు నాయుడు లిప్స్టిక్ లాంటోడని చెరిపేస్తే మాయమైపోయే రకమని కానీ జగనన్న చక్కటి చిరునవ్వుతో ఆంధ్ర రాష్ట్ర ఉపాధి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తూ ప్రేమను పంచుతున్నారు, శ్రీకాళహస్తిలో తెలుగుదేశం టికెట్ లేదని చెప్పడంతో ఆరు నెలలు ముందుగా హైదరాబాదు నుండి వచ్చి నేడు ఖర్జూర వ్యాపారం చూస్తూ శ్రీకాళహస్తి ప్రజలను పచ్చి మోసం రతన్దారులందరూ తెలుగుదేశం పక్కన ఉంటే పేద ప్రజలందరూ జగనన్న పక్కన ఉన్నారని వారి ఆశీర్వాదాలు ఉన్నంతవరకు ఎవరు ఏమి చేయలేరు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో పేద ప్రజలకు సెంటు స్థలం ఇస్తుంటే దాన్ని కూడా రాజకీయం చేసి పేద ప్రజలు కడుపు కొడుతున్నారు మీ జడుపులకు నేను పేద ప్రజల కోసం నా ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు ఏ కష్టం వచ్చినా మీ కష్టాలు తీర్చడం కోసం ఒక పనిమనిషి లాగా నేను నా బిడ్డ ఇద్దరం ఉన్నామని తెలిపారు.పేద ప్రజలు సంతోషం కోసం అనునిత్యం శ్రమిస్తున్న జగనన్నకు మీ అందరి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బర్రి హేమభూషణ్ రెడ్డి, కునాటి రమణయ్య యాదవ్, జడ్పిటిసి సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, బత్తి శెట్టి, వయ్యాల కృష్ణారెడ్డి, కందాటి ఈశ్వర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, మధు రెడ్డి, శ్రీకాళహస్తి ఏర్పేడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమబాటలో... ప్రైవేటు వైద్యం

డయాగ్నస్టిస్ సెంటర్ నుండి 50 శాతం వచ్చే కమిషన్లకు కక్కుర్తి పడి టెస్టులు పేరుతో అమాయక పేదల రోగాలకు నిలువ దోపిడి చేస్తున్నారు.అసలే విజృంభిస్తున్న విష జ్వరాలు.సీజన్ వ్యాధులతో పల్లెలకు పల్లెలు మంచాన పడుతున్న దుస్థితి ఏర్పడుతూ ఉంది. రోగులకు టెంపరేచర్ వస్తే డెంగు మలేరియా టైఫాయిడ్ అనే భయంతో ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. వి.కోట మండలంలో ప్రైవేటు ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఎంబీబీఎస్ వైద్యులు వల్లే డయాగ్నస్టిక్ సెంటర్లు, మందులు షాపులు నందు అనుభవం లేని వారు నిర్వహిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు అన్ని తెలిసి ఉన్న మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వారికి రాజకీయ నాయకులు అండదండాలు నిండుగా ఉన్నాయని అంటున్నారు. వి.కోట మండలం చుట్టపక్కల గ్రామాలు ప్రజలు ఆర్.యం.పి.లు తమ దగ్గరకు వచ్చే రోగులను వైరల్ జ్వరాల పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అక్కడ అడుగుపెట్టే రోగులకు ఆ పరీక్ష ఈ పరీక్ష అని చిక్కులు చూపిస్తున్నారు. ప్రైవేటు వైద్యులు. నిబంధనలకు విరుద్ధంగా డయాగ్నస్టిక్ సెంటర్లు ఫార్మసీలు నడిపిస్తున్న సంబంధించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అంటున్నారు. లికంటి తుడుపు చర్యలులి మధ్యతరగతి, పేదలను దోచుకుంటున్నట్లు పక్క ఆధారాలతో నిబంధనలు విరుద్ధంగా పలు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులు బయటపడుతున్న, జనం నుండి ఫిర్యాదులు వస్తున్న అధికారులు దాడులు నిర్వహించి అటువంటి వాటిని సీజ్ చేస్తామని చెప్పినప్పటికీ అది కంటితుడుపు చర్యగానే మిగిలిపోతూ ఉంది. తాజాగా ఒక ప్రైవేటు నర్సింగ్ హెూమ్ నందు వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందితే డాక్టరు శవాన్ని ముందర పెట్టుకొని బేరమాడిన ఘటనలు ఎన్నో జరిగాయి. మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఎంతో కొంత డబ్బులు ముట్టజెప్పి డాక్టర్ల మీద కేసులు రాకుండా చేసుకుంటున్నారు. వి.కోట మండల పరిధిలో వందల కొద్ది గుర్తింపలేని డయాగ్నల్ సెంటర్లు ఫార్మాసిస్టులో అనుభవం లేని సిబ్బందిని పెట్టుకొని ప్రైవేటు ఆసుపత్రి నడుపుతున్నాడు. ఇప్పటికైనా దర్యాప్తు సంస్థల నిఘాధికారులు, వైద్య శాఖ ఉన్నతాధికారులు నిబంధన విరుద్ధంగా నడుచుకుంటూ ధనార్జనే ధ్యేయంగా ముందుకు పోతున్న ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజానీకం కోరుతున్నారు.

## చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం



**చంద్రగిరి, మేజర్ న్యూస్:**
పాలకవర్గ ఛైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ చేగు ముని గోవర్ధన్ గుప్తాతో పాటు మార్కెట్ యార్డు డైరెక్టర్లుగా దాసరయ్యగారి మమత, ఉమ్మాది సురేఖ, షేక్ మహమ్మద్ హుస్సేన్, తలారి సుజాత, పి.ఉమాదేవి, కె.రవీంద్రనాథరెడ్డి, బి.ప్రశాంతి, సి.సరస్వతి, సి.మనోహర్ రెడ్డి, పి.మల్లిఖార్జునరెడ్డి, ఎస్.బావాజాన్, పి.భువనేశ్వరి, కె.మదనమోహన్ రెడ్డిలు ఉన్నారు.

### శ్రీ రాముని అక్షంతలకు ప్రత్యేక పూజలు

కుప్పం, మేజర్ న్యూస్:

కుప్పం మున్సిపాలిటీ పరిధిలోనీ కమతమూర్ రోడ్డు, శేఖర్ నగర్‌లోని వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు అయోధ్య రామ మందిరం నుండి తెచ్చిన అక్షింతలకు, స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి భక్తులందరికీ పంచి శ్రీరాముని ఖ్యాతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, తులసి నాథ్, అనంత్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### కరాటే పోటీల్లో సత్తా చాటిన తపస్య విద్యార్థులు



రేణిగుంట, మేజర్ న్యూస్:

ఆదివారము చిత్తూరులో నిర్వహించిన "ఇంటర్నేషనల్ గోజు-ర్యూ కరాటే పోటీల్లో రేణిగుంటకు చెందిన డాక్టర్ బషీర్ తపస్య పాఠశాల విద్యార్థులు పోటీల్లో విజేతలుగా ప్రతిభ చాటరని, తపస్య పాఠశాల అధినేత విక్రమ్ శాలీ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె. అనూష మాట్లాడుతూ ఈ కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు తమ విద్యార్థులు 9 బంగారం పథకాలు, 5 సిల్వర్ పథకాలు, 5 బ్రౌంజ్ పథకాలను గెలుపొందడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

### కె.సి.మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కుప్పం,మేజర్ న్యూస్:

కుప్పం మండల పరిధిలోని కంగుంది గ్రామపంచాయతీలో కే.సి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని టీడీపీ ఇంఛార్జి పీ.ఎస్.మునిరత్నం,డాక్టర్లు కలిసి ప్రారంభించారు. ఈ ఉచిత శిబిరానికి దాదాపు 200 మందికి పైగా అనేక సమస్యలు ఉన్న వారు హాజరయ్యారని వారు తెలిపారు. ఈ ఉచిత శిబిరంలో డాక్టర్ మంజునాథ్,డాక్టర్ బాలాజీ,డాక్టర్ చైతన్య కృష్ణా తదితరులు వచ్చిన రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రక్త పోటు, మధుమేహంతో పాటు శరీర ద్రవ్యరాశి సూచిక, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలు ఉచితంగా చేశారు. రోగులకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. పట్టణ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించినందుకు గాను కంగుంది గ్రామస్థులు ప్రత్యేకంగా కే.సి హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. ఈ ఉచిత వైద్య శిబిరా కార్యక్రమంలో డాక్టర్ మంజునాథ్,డాక్టర్ బాలాజీ,డాక్టర్ చైతన్య కృష్ణా మరియు కే.సి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ నాయకులు సన్మానం

కార్వేటి నగరం, మేజర్ న్యూస్:



కార్వేటి నగరం మండలం కేశవ కుప్పం గ్రామానికి చెందిన బీసీ సంఘర్షణ సమితి నాయకుడు అన్నా రామచంద్ర యాదవ్ నూతన సంవత్సర పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రాజు మాణిక్ రెడ్డి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా నన్ను ఆదరించండి

## - వన్నెకుల క్షత్రియ ఆత్మీయ సమావేశంలోఎమ్మెల్సీ భరత్

## - వన్నెకుల క్షత్రియ ఆత్మీయ సమావేశం విజయవంతం



శాంతిపురం, మేజర్‌న్యూస్:

మీ సమస్యను తీర్చడానికి గడపగడపకు నియోజకవర్గమంతా తిరిగానని మీ బిడ్డగా నన్ను ఆదరించి రానున్న ఎన్నికల్లో శాసనసభ సభ్యుడుగా నన్ను గెలిపించాలని ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని కడపల్లిలో జరిగిన "వన్నియకుల క్షత్రియ ఆత్మీయ" సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కుప్పం నియోజకవర్గంలో 72 శాతం సామాజిక వర్గం ఉన్న వన్నియకుల క్షత్రియులకు రాజ్యాధికారాన్ని అందివ్వడమే ధ్యేయంగా దివంగత నేత మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ కే చంద్రమౌళి తనయుడిగా మీ ముందుకు వచ్చానని అన్నారు. కుప్పం నియోజకవర్గంలో తమ సామాజిక వర్గం ఈసారి శాసనసభ్యులుగా గెలవాలని ఆకాంక్షను రగిలించిన వ్యక్తి దివంగత నేత డాక్టర్ కె చంద్రమౌళి గారని ఆయన ఆశయ సాధన కోసం తాము అహర్నిశలు కుప్పం నియోజకవర్గంలో ప్రజా సేవలో నిమగ్నమయ్యా మన్నారు. గతంలో 70 వేల ఓట్లను సాధించిన మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈసారి వన్నియకుల క్షత్రియ సామాజిక వర్గానికి, కుప్పం నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయడానికి నన్ను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించుకోవాలని సభాముఖంగా కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గా భరత్, రాష్ట్ర వన్నికుల క్షత్రియ ఛైర్మన్ వనిత శ్రీను, శాంతిపురం మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి,కుప్పం మండల కన్వీనర్ హెచ్ ఎం మురుగేష్,గుడిపల్లి మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కో కన్వీనర్ రామ్మూర్తి,మండల వన్నియకుల క్షత్రియ సంఘం అధ్యక్షుడు వెంకటస్వామి,శాంతిపురం మండల పరిషత్ అధ్యక్షులు కే వసుంధర కోదండ రెడ్డి రెస్కో మాజీ అధ్యక్షులు జే. చక్రపాణి రెడ్డి, కుప్పం నియోజకవర్గం మాజీ వన్నియకుల క్షత్రియ సంఘం అధ్యక్షుడు గోవిందరాజులు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఎం సుబ్రహ్మణ్యం, ఆ సామాజిక వర్గానికి చెందిన నేతలు ఆర్ఎంకె మురుగన్ బి వెంకటాచలం కర్లగట్ట గోవిందరాజస్వామి గుడి అధ్యక్షులు చిన్నయ్య చిన్నరాయప్ప తోపు చేయమని కోటప్ప రమేష్ రమణప్ప చంద్రప్ప రామకృష్ణ ముని వెంకటప్ప శ్రీనివాస్ మురుగేష్ మంగమ్మ కుప్పం నియోజకవర్గం లోని వన్నెకల క్షత్రియ సామాజిక వర్గ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరంపై ఎస్ఐ దాడులు

వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:

వరదయ్యపాలెం మండలంలోని బత్తల వల్లం సమీపంలో కోడిపందాలు ఆడుతున్నారని,సమాచారం అందుకున్న ఎస్ఐ నాగార్జున రెడ్డి,స్థావరంపై దాడులు నిర్వహించి నలుగురిని అదుపులో తీసుకొని వారి వద్ద నుండి రెండు కోళ్ళు,1,030 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ ఐ ప్రకటనలో తెలిపారు.

### సత్యవేడు సర్కిల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన సీఐ శివకుమార్ రెడ్డి

సత్యవేడు,మేజర్ న్యూస్:



గత రెండున్నర సంవత్సరములుగా సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పని చేసిన శివకుమార్ రెడ్డి బదిలీ లో భాగంగా నంద్యాల రూరల్ సర్కిల్ కు రిలీవ్ అయ్యారు.పనిచేసిన కాలములో శాంతి భద్రతల పరిరక్షణలో సత్యవేడు సర్కిల్ పరిధిలో ఉన్న నాగలాపురం,సత్యవేడు,వరదయ్యపాలెం ప్రజలు,నాయకులు,ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మరియు యూట్యూబ్ చానల్స్ వారి సహకారము మరువలేనిది మరియు మా యొక్క పోలీస్ సిబ్బంది,మహిళా పోలీస్, రెవిన్యూ,జ్యుడిషియరి మిగిలిన వివిధ శాఖల సిబ్బంది సహకారం మరువలేనిది అని సీఐ శివకుమార్ రెడ్డి అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తనకు సహకారం అందించిన అందరికీ ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఘనంగా టిడిపి యువనేత

## జెవీ శివప్రసాద్ పుట్టినరోజు వేడుకలు

గంగాధరనెల్లూరు, మేజర్‌న్యూస్:



గంగాధర్ నెల్లూరు మండల టిడిపి సమన్వయకర్త జెవీ శివప్రసాద్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మూడు రోడ్లు కూడా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం ఎదుట భారీ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను అభిమానులు కుటుంబ సభ్యులు బంధువులు ఘనంగా నిర్వహించారు. తనకు టిడిపి పార్టీ తనపై నమ్మకం ఉంచి పదవి కట్టబెట్టినందుకు తన వంతు శక్తివంచన లేకుండా గంగాధర నెల్లూరులో టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ విజయం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా శివప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొని శివప్రసాద్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

### గాజుల పెళ్లూరు నివాసికి ఇస్రో ఛైర్మన్ ద్వారా డాక్టరేట్ ప్రధానం

బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్ న్యూస్:




మండలంలోని గాజుల పెళ్లూరు గ్రామ హరిజనవాడకు చెందిన కుక్కంభాకం రమణయ్య మరియు అంకమ్మ దంపతుల పెద్ద కుమారుడు కే చంద్రశేఖర్‌కు ఈనెల 5వ తారీఖున జరిగిన జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ స్నాతకోత్సవంలో పీహెచ్డీ అవార్డును దేశంలోని అత్యున్నత ప్రభుత్వ సంస్థ ఇస్రో కు చైర్మన్ అయిన డాక్టర్ శ్రీధర పనికర సోమనాథ్ మరియు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కట్టా నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగినది. చంద్రశేఖర్ దళిత నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ, అంచలంచెలగా ఎదిగి సరస్వతీ పుత్రుడుగా పీహెచ్డీ పట్టాను అందుకోవడంతో గాజుల పెళ్లూరు గ్రామస్తులు మరియు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## లక్ష మెజారిటీయే లక్ష్యంగా పని చేద్దాం

### - ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్





కుప్పం,మేజర్ న్యూస్:

కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో నివసిస్తున్న కుప్పం ప్రజల ఆధ్వర్యంలో బెంగళూరు టిడిపి ఫోరమ్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ఈ దఫా కుప్పం నియోజకవర్గంలో లక్ష మెజారిటీ లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ 10 మందితో చంద్రబాబుకు ఓటు వేయించాలని కోరారు. టిడిపి అధినేత కుప్పం నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని, వాటిని సంపూర్ణంగా ప్రజలకు అందించే నాయకుడు చంద్రబాబు ఒక్కరే అన్నారు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి రేపటి భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే అన్న విషయాన్ని క్లుప్తంగా ప్రజలకు వివరించాలని సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ బెంగళూరు టిడిపి ఫోరం సభ్యులకు తెలిపారు.

## ప్రజల ఆరోగ్యం దృష్ట్యా విధులకు హాజరుకండి

**- నగరకమీషనర్‌డా. జెఅరుణ**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:**

నగర పరిధి లోని ప్రజల ఆరోగ్యం దృష్ట్యా మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులు తమ విధులకు హాజరుకావాలని నగర పాలక కమిషనర్ డా. జె అరుణ కోరారు. ఆదివారం మధ్యాహ్నం నగరపాలక కార్యాలయంలో మున్సిపల్ అవుట్సోర్సింగ్ ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం కార్మికుల యూనియన్ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి చర్చించారు. మున్సిపల్ ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య లోపం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య కార్మికులు విధులకు హాజరుకావాలని కోరారు. కమిషనర్ పిలుపుతో కార్మిక సంఘాల నాయకులు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, మున్సిపల్ అవుట్సోర్సింగ్ ప్రజారోగ్య, ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## పుస్తకాలతో స్నేహం....జీవితానికి వెలుగు



**పలమనేరు మేజర్ న్యూస్**

పుస్తకాలతో స్నేహం చేయడం ద్వారా జీవితంలో వెలుగులు నింపుకోవచ్చని మండల విద్యాశాఖ అధికారులు లీలారాణి వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం స్థానిక ఏనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలోని పిల్లలకు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసీనాదం నాయుడు ఆధ్వర్యంలో గ్రంథాలయ పుస్తకాలు అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకాలే నిజమైన స్నేహితులన్నారు ఈ కార్య క్రమంలోవసతి గృహ అధికారి సోమ సుందర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

**సీనియర్ దళితనేత బంధార్లపల్లి రామమూర్తి**

## ఆకస్మాత్తు మరణందళితులకు తీరని లోటు

**దళిత నేతలు ప్రగాఢ సంతాపం**

**ఐరాల,(మేజర్ న్యూస్)**

సీనియర్ దళిత ఉద్యమ నేత బందార్ల పల్లి రామూర్తి ఆదివారం ఉదయం అకస్మాత్తుగా మరణం దళితులకు తీరని లోటు అని, పూతలపట్టు నియోజక వర్గం లో పలువురుదళిత నేతలు ప్రగాఢ సంతాపాన్ని బాధాకరం తెలిపారు చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం బందార్ల పల్లి హరిజనవాడ కు చెందిన రామూర్తి చిత్తూరు జిల్లా లో దళిత మహాసభ ఉద్యమానికి అన్నివిధాల సహకరించారన్నారు. పాత తరానికి చెందిన సీనియర్ దళిత నేత రామూర్తి మరణం దళిత ఉద్యమానికి తీరని లోటుగా మారిందాన్నారు. ప్రధానంగా చిత్తూరు జిల్లా పూతలపట్టు మండల కేంద్రంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి ఎనలేని కృషి చేశారన్నారు. చిత్తూరు జిల్లాలోను దళిత ఉద్యమ నేతగా నే కాకుండా తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగిగా ప్రత్యేక గుర్తింపు పొందారు అన్నారు. పూతలపట్టు మండలంలో దళిత ఉద్యమానికి పెద్దదిక్కుగా ఉన్న రామూర్తి అకస్మాత్తుగా మరణించడంతో తర తరానికి తీరని లోటు అని వారు తెలిపారు.ఈసందర్భంగా వారు బందార్లపల్లి రామూర్తి కి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జీ

# వైసీపీ పార్టీ నుంచి

# తెలుగుదేశం పార్టీలో చేరిన వైకాపా నాయకులు, ప్రజలు

# వైసిపి నుంచి టిడిపి పార్టీలోకి వలసల పర్వం



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**

ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పార్టీలలో వలసల పర్వం జోరందుకుంది. ఇందులో భాగంగా చిత్తూరు రూరల్ మండలం దిగువ మాసపల్లి పంచాయతీ పరిధి లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శశికర్ బాబు, రాజ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన పార్టీలలో చేరడానికి రూరల్ మండల పరిధి లోని తాళం భేడు, నల్ల వెంకటయ్య గారి పల్లి, అప్పయ్య గారి పల్లి,కొత్తూరు, చెట్టిగారి పల్లి, చింతలగుంట్ట, తదితర గ్రామాల నుంచి సుమారు 250 కుటుంభాలు వైసిపి పార్టీ నుంచి టిడిపి, జన సేన పార్టీ తీర్థపుచ్చుకోవడానికి సిద్ధమై వచ్చారు. వీరిని మాజీ జడ్పీ చైర్మన్ గీర్వాణి చంద్రప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు , తిరుపతి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కిరణ్ రాయల్ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయారని భూకబ్జాలు, ఎస్సీ,బీసీల వేధింపుల కారణంగా ప్రజలు తమకు రక్షణ కావాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే పార్టీకి పట్టం కట్టాలని ఉద్దేశంతోనే తెలుగుదేశం జనసేన పార్టీలో చేరుతున్నారని తెలిపారు. అనంతరం మాజీ జడ్పీ చైర్మన్ గీర్వాణి చంద్రప్రకాష్ మాట్లాడుతూ దిగువ మాసపల్లి తెలుగుదేశం పార్టీకి పెట్టిన కోటగా ఉండేదని కొందరు స్వార్థ రాజకీయ నాయకులు కారణంగా కొంత మంది పరిసర ప్రాంతాల నాయకులు వైసిపి పార్టీలోకి వెళ్లారని, పాలనా లోపంతో పార్టీలో న్యాయం జరగక తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, సీనియర్ టిడిపి నాయకులు గురజాల చెన్నకేశవులు నాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆరని కవిత, జనసేన నాయకులు లోచన్ తదితరులు పాల్గొన్నారు.

# రంకెలేసిన.. కోడె గిత్తలు..!

**- ప్రజలకు అభివాదం చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**- నూతిగుంట పల్లిలో జేజేలు పలికిన యువత**







**రామచంద్రాపురం, మేజర్ న్యూస్**

ఉరకలేసే ఉత్సాహంతో రంకలేసిన కోడెగిత్తల జోరుకు కళ్లెం వేసే ప్రయత్నం చేశారు కుర్రాళ్లు.. ఆ పట్టులో పలువురు గాయపడగా మరికొందరు చేతికందిన పలకలతో సంబరాలు చేసుకున్నారు. రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచాయతీ నూతిగుంట పల్లిలో ఆదివారం పశువుల పరస జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు అక్కడకు వెళ్లిన తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఆయన వెంట నడిచిన యువత మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ జేజేలు పలికారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రాకతో పశువుల పరస చూసేందుకు వచ్చిన కొంత మంది జనం సెల్ఫీలు దిగుతూ తమ అభిమానాన్ని చాటారు.

## మురికివాడల అభివృద్ధికి సహకరించండి

**- ఐఓసీఎల్ అధికారులకు చిత్తూరు నగరం 20 వ డివిజన్ కార్పొరేటర్ అశోక్ వినతి**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

తన డివిజన్ పరిధిలోని ఇరువారం మురికివాడలో కమ్యూనిటి భవనం నిర్మించాలని, డ్రైనేజి వ్యవస్థ అద్వానంగా ఉందని వాటి అభివృద్ధికి సహకరించాలని 20 వ డివిజన్ కార్పొరేటర్ కే అశోక్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఐఓసీఎల్ సౌత్ ఇండియన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ శైలేష్ తివారీని కోరారు. ఈ మేరకు కార్పొరేటర్ అశోక్ చిత్తూరు నగరంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ క్వార్టర్స్‌లో ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన డివిజన్ పరిధిలోని పలు మురికివాడల పరిస్థితి, వాటి అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై ఐఓసీఎల్ అధికారి తివారితో చర్చించి సహాయ, సహకారాలు అందజేయాలని వినతిపత్రం సమర్పించారు. ఇరువారంలోని ప్రజలు డ్రైనేజి పైపులైన్లు, కమ్యూనిటి హాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఐఓసీఎల్ సౌత్ ఇండియన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ శైలేష్ తివారీ సానుకూలంగా స్పందించి కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ రెస్పాన్సిబిలిటీ సిఈఆర్ ) ఫండ్స్ వినియోగంపై నివేదికలు అందజేయాలని చిత్తూరు నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ గోవర్ధన్ ను కోరారు.

## విద్యావంతులను చట్టసభలకు పంపండి

**: ఆఫ్ నేత బొంతల రాజేష్ రాయల్**



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థుల చీపురు గుర్తుపై ఓటు వేసి విద్యావంతులను చట్టసభలకు పంపాలని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బొంతల రాజేష్ రాయల్ ప్రజలను అభ్యర్థించారు. ఆప్ నియోజకవర్గ కన్వీనర్ బొంతల రాజేష్ రాయల్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాన్యుడి శంఖారావం ప్రజాచైతన్య యాత్ర 12వ రోజు ఆదివారం నగర పరిధిలోని 11వ వార్డులో పెద్ద కాపు లేఅవుట్, తాతయ్యకుంట గంగమ్మ వీధి, తిరుమల బైపాస్ రోడ్, బస్టాండ్ ప్రాంగణాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమానికి ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ కో ఆర్డినేటర్ నీరుగట్టు నగేష్ పాల్గొని ప్రజలకు పార్టీ ఢిల్లీ, పంజాబ్ లలో చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాలను వివరించారు. మార్పు కోరుకునే ప్రతి ఒక్కరూ చీపురు గుర్తుకు ఓటు వేసి విద్యావంతులను చట్టసభలకు పంపించాలని కోరారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన 11వ వార్డ్ మహిళా కో.ఆర్డినేటర్ గా గంగోజమ్మ ను నియమించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలా, విజయ, భాస్కర్, రమేష్, మనోజ్, మహేష్ , అంజి పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ కు సిమ్స్ ఉద్యోగులు శుభాకాంక్షలు



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

స్వీమ్స్ ఉద్యోగ సంఘం, స్వి మ్స్ ఫ్యాకల్టీ కౌన్సిల్ కలసి ఆదివారం టిటిడి చైర్మన్, ఎమ్మెల్యే, స్విమ్స్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిలను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు స్విమ్స్ శాశ్వత డాక్టర్లు, ఉద్యోగులకు కూడా టిటిడి ఉద్యోగులకు ఇచ్చిన నిబంధనల మేరకు ఇంటి స్థలలు ఇవ్వాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ కౌన్సిల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉమామహేశ్వర రావు,డాక్టర్ హరిప్రసాద్ రెడ్డి, డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి,డాక్టర్ శివ శంకర్,డిప్యూటీ డైరెక్టర్ ఎర్రంరెడ్డి, స్విమ్స్ ఎంప్లాయిస్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ స్థాపకులు మాజీ డిప్యూటీ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి (పిఆర్వో),స్విమ్స్ ఉద్యోగ సంఘం తరఫున భూపాల్, పద్మనాభ రెడ్డి, కుమార్, శివ, అరుణ, బయ్యమ్మ, ధనరేఖ, వరలక్ష్మి ,ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## భూమన అభినయ్‌ను అభినందించిన రాజు క్షత్రియులు

**తిరుపతి, మేజర్ న్యూస్:**



అభినవ యువ నేత భూమన అభినయ్ రెడ్డిని ఆయన నివాసంలో ఆదివారం ఉదయం స్థానిక రాజు క్షత్రియ నాయకులు కలసి శాలువా కప్పి హృదయపూర్వకంగా అభినందించారు. రాయలసీమ రాజుల రాజకీయ చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుండ్రాజు సుకుమార్ రాజు, కొత్త వీధిలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు దాసానం ప్రసాద్ రాజు, వైకాపా సీనియర్ నాయకులు రామరాజు, రామకృష్ణ మారాజు, శేషమారాజు, వెంకటేశ్వర్లు రాజు, కామరాజు, గురు ప్రసాద్ రాజు, వెంకటేశ్వర్ల రాజు, చంద్రశేఖర్ రాజు, వెంకట్ రాజు, సుబ్బరాజు, మధుసూదన్ రాజు, భక్తవత్సల రాజు పరమానందరాజులతోపాటు రాజు క్షేత్రాణి ఐక్యవేదిక నాయకురాలు సంధ్యారాణి, నీరజ, పద్మజ, భార్గవి, సంపూర్ణమ్మ తదితరులు మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు. భవిష్యత్తులో తనకు మద్దతుగా నిలుస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా అభినయ్ మాట్లాడుతూ క్షత్రియుల అభివృద్ధికి తన వంతు సాయం అందజేస్తామన్నారు.

## శ్రీవారి సేవలో ఏపి డెప్యూటీ సీఎం నారాయణ స్వామి

**తిరుమల, మేజర్‌న్యూస్:**



దేశాన్ని నాశనం చేసే వాళ్ళంతా ఒక్కటై పోయి జగనన్నపై కుట్ర పోందుతున్నట్లు ఏపి డెప్యూటీ సీఎం నారాయణ స్వామి విమర్శించారు. ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో నారాయణ స్వామి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించున్నారు. దర్శ నంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చినా ఆయన మీడియాతో మాట్లాడుతూ... జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కాకుండా కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాం ˇని, సీట్లు మార్చుతున్నారని చంద్రబాబు ఆరోపణలు చేసే ముందు ఒక్కసారి చంద్రబాబు ఎంత మంది సీట్లు ఇచ్చారో ఆలోచించాల న్నారు.. దేశాన్ని నాశనం చేయాలని చూసే వాళ్ళంతా ఒక్కటయ్యారని, రాజశేఖరరెడ్డి చావుకు కాంగ్రెస్, చంద్రబాబు కారకులు అని మాట్లాడిన వారందరూ ఒక్కటైనారని, రాజశేఖర రెడ్డి ఫోటో పెట్టుకుని ఓట్లు అడుకొంటున్నారని ఆయన విమర్శిం చారు. పవన్ కళ్యాణ్ బిజెపితో కలిసి కంప్లీట్‌గా డిపాజిట్ లేకుం డా చేసుకుంటే, నాన్ లోకల్ అయిన చంద్రత ఏదేదో మాట్లాడుతున్నారు. ఎవరూ కాంగ్రెస్‌లో చేరినా జగన్‌కు వచ్చినా నష్టం లేదని, ఎన్ని కుట్రలు పన్నినా జగన్ మోహన్ రెడ్డిని ఓడించలేరని నారాయణ స్వామి స్పష్టం చేశారు.

## జనవరి 16న తిరుమలలో శ్రీవారి పార్వేట ఉత్సవం

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి పార్వేట ఉత్సవం జనవరి 16 వతేదీ ఘనంగా జరగనుంది. అదేరోజున గోదాపరిణయోత్సవం నిర్వహిస్తారు. గోదాపరిణయోత్సవం సందర్భంగా ఉదయం 9 గంటలకు ఆండాళ్ అమ్మవారి మాలలను పెద్ద జీయర్ మఠం నుండి ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకు వెళ్ళి స్వామివారికి సమర్పిస్తారు. ఆనంతరం మధ్యాహ్నం 1 గంటకు శ్రీ మలయప్పస్వామివారు, శ్రీ కృష్ణస్వామివారు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ ఆస్థానం, పారువేట కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం స్వామివారు ఆలయానికి చేరుకుంటారు.

### ఆర్జితసేవలు రద్దు :

ఈ ఉత్సవాల కారణంగా జనవరి 16న శ్రీవారి ఆలయంలో నిర్వహించే అష్టదళ పాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం మరియు సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

# అభ్యర్థి ఎవరైనా సరే గెలుపు మనదే

**- మన కులాన్ని ప్రేమిద్దాం.. ఇతర కులాలను గౌరవిద్దాం**

**- ప్రపంచ స్థాయి గుర్తింపు ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్**

**- బలిజ ఉద్యోగుల, మేధావుల ఆత్మీయ సమావేశంలో జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**



**తిరుపతి, మేజర్‌న్యూస్:**

తిరుపతి టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఎవరైనా సరే గెలుపు మాత్రం మనదే కావాలన్నారు ఉమ్మడి చిత్తూరుజిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. ఆదివారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హొటల్ లో జరిగిన బలిజ ఉద్యోగుల, మేధావుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని 2024 కేలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కులాన్ని ప్రేమిస్తూనే ఇతర కులాలను గౌరవించాలన్నారు. పవన్ కళ్యాణ్ కూడా కులాలను కలిపే విధానం, మతాల ప్రస్తావన లేని రాజకీయం చేయాలన్నారన్నారు. అన్ని సామాజిక వర్గాలతో కలిసి ఉండాలని పిలుపునిచ్చారు. మాటల్లో, భాషలో ఎక్కడా తేడా లేకుండా ఇతర సామాజిక వర్గాలను గౌరవించాలన్నారు. ఇంట్లో దేశ నాయకులు మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజులాంటి మహనీయులంతా "తరతరాల కోసం సంపాదిస్తే రెండో తరానికి గుర్తుండదు. ఏమైనా చేద్దాం ఈ తరానికి" అనే ఆలోచనతో తాము పోరాటాలు చేశారన్నారు. త్యాగంతో, నిస్వార్థంగా పనిచేయడం వల్లే వాళ్లను ఇంకా గుర్తించి గౌరవిస్తున్నామన్నారు. అలాంట గుణగణాలు ఉన్న ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. తమ సామాజిక వర్గానికి చెందిన అంతటి మహోన్నతమైన వ్యక్తి పవన్ కళ్యాణ్ ను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. లక్షల మంది ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్నా కోట్లు సంపాదించే అవకాశం ఉన్నా అవన్నీ వదులుకొని రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రతి మనిషి జీవితంలో రాజకీయం కూడా భాగమై పోయిందన్నారు. రాజకీయం మనకెందుకులే అనుకోకుండా పవన్ కళ్యాణ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. తిరుపతిలో జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థిని తప్పకుండా గెలిపించుకుంటామన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబులు తమ స్వార్థం కోసం కాకుండా రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను గెలిపించేందుకు ఉమ్మడిగా పోటీ చేస్తున్నారని తెలిపారు. సమర్థులు మాకెందుకులే అని ఇంట్లో కూర్చుంటే అసమర్థులు రాజ్యాలు ఏలుతారని పవన్ కళ్యాణ్ ఎప్పుడూ చెబుతూ ఉంటారని, అందుకే మేధావులు రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాలన్నారు. ఒక్కో మేధావి అయిదు వందల ఓట్లను ప్రభావితం చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టీడీపీ రాష్ట్ర నాయకులు వూక విజయ్ కుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం, డా. సురేంద్ర, బీజేపీ నాయకులు సామంచి శ్రీనివాస్, జనసేన రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణి, రాష్ట్ర కార్యక్రమాల కోఆర్డినేటర్ పగడాల మురళి, రాయలసీమ మహిళా కోఆర్డినేటర్ ఆకుల వనజ, జిల్లా గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి ఆనంద్, హేమకుమార్, బాటసారి, చంద్రగిరి పాయింట్ అఫ్ కాంటాక్ట్ ఇంచార్జి దేవర మనోహర్, జిల్లా యువనాయకులు యువరాజ్ రాయల్, నగర ఉపాధ్యక్షులు పార్థు, నగర కార్యదర్శులు కిరణ్ కుమార్, మనోజ్, గౌస్ బాషా, దిలీప్, అర్బన్ అధ్యక్షులు జనసేన సాయి, జనసైనికులు మోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు..





**తిరుమల, మేజర్‌న్యూస్:**



తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఇవాళ ఉదయంస్వామివారి నైవేద్య విరామ సమయంలో ప్రభుదేవా ఫ్యామిలీ సుందరం మాస్టర్, యాక్టర్ సురేఖ వాణి,యాంకర్‌లాస్య కుటుంబం వేరువేరుగా స్వామివారి సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.. దర్శనంతరం ఆలయ రంగనాయకులు మండపంలో వీరికి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# శాంతి భద్రతల రక్షణలో సాయుధ దళ పోలీసుల సేవలు కీలకం

**- ఫైరింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న ఎస్పీ**

**- ప్రతిభ చూపిన అధికారులకు అభినందన**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**





పోలీస్ డిపార్ట్మెంట్ కు చెందిన వార్షిక ఏ.ఆర్.మొబిలైజేషన్‌లో బాగంగా ఫైరింగ్ ప్రాక్టీసు ఆదివారం కల్యాణి డ్యామ్ వద్ద ఫైరింగ్ రేంజ్ లో ఏ.ఆర్.సిబ్బంది అధికారులకు ఫైరింగ్ ప్రాక్టీసు నిర్వహించారు. ఇందులో జిల్లా ఎస్పీ ఆకస్మికంగా పాల్గొని స్వయంగా పలు రకాల తుపాకులతో నీల్ పోజిషన్, స్టాండింగ్ పొజిషన్, లయింగ్ పొజిషన్ లో అత్యాధునిక ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేసి సిబ్బందిలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఈ సంధ్భంగా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీసుల సేవలు చాలా కీలకమన్నారు. అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని తెలిపారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఫైరింగ్ రేంజ్ లో క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుందన్నారు. ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ ప్రాక్టీసెస్ ను జాగ్రత్తగా చేయాలనీ సూచించారు. అనంతరం ఏఆర్ పోలీసు అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ ప్రక్రియ గూర్చి ఎస్పీ పలు సూచనలు అందించారు. ప్రతి ఒక్క బుల్లెట్టు టార్గెట్ (లక్ష్యం) వైపే బుల్ పడే విధంగా తర్ఫీదు పొందాలని సూచించారు. అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ ఉన్నతి కోసం ముందడుగు వేయాలన్నారు. జిల్లా రాష్ట్రంలోనే అతి పెద్ద జిల్లా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీవారి ఆలయం ఇక్కడే ఉన్నందున ఇక్కడ విఐపి లు, వివిఐపి లకు ఒక పక్క సరైన భద్రతను కల్పిస్తూ.. మరోపక్క ప్రజా రక్షణ కొరకు అహర్నిశలు పాడుతున్నారనీ కొనియాడారు. ఇలాంటి పరిస్థితిలో ప్రముఖులకు భద్రత కల్పించాలని వారికి రక్షణ కల్పించాలని కొన్ని నెలలు శిక్షణ అవసరమని అందులో భాగంగానే వార్షిక మొబిలైజేషన్ లో భాగంగా నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు శాంతిభద్రతలు కులశేఖర్, నేర విభాగం విమల కుమారి, సెబ్ రాజేంద్ర, డిఎస్పీలు ఎస్ బి గిరిధర, దిశ కాటమరాజు, తిరుమల భాస్కర్ రెడ్డి, చంద్రగిరి యశ్వంత్, రేణిగుంట భవ్య కిషోర్, తిరుపతి సురేంద్ర రెడ్డి, క్రైమ్ రవికుమార్, ఏఆర్ రవీంద్రారెడ్డి, చంద్రశేఖర్, సిఐలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

## ఓం శక్తి ఆలయంలో పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ చిన్న హరిజనవాడలో ఆదివారం ఉదయం ఓం శక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేక నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఓం శక్తి మహిళలు పాల్గొన్నారు.

## ఎస్మా చట్ట ప్రతులను తగులబెట్టిన అంగన్వాడీలు కార్యకర్తలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో గత 27 రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం ఎస్మా చట్టం ప్రతులను అంగన్వాడీ ఉద్యోగులు తగలబెట్టారు. సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి మమత మాట్లాడుతూ మా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాధించుకునేందుకు శాంతియుత నిరసన తెలియజేస్తున్న తమను భయపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తమపై ఎస్మా చట్టం ప్రవేశపెడితే భయపడే ప్రసక్తే లేదని తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఎస్మా చట్టం ప్రతులను తగలబెట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## జెఎన్‌టియు లో మెరిసిన ఆణిముత్యం

### ఎంసెట్ లో గోల్డ్ మెడల్ సాధించిన పుష్పలత




**పలమనేరు, గంగవరం మేజర్ న్యూస్**

పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం దండపల్లి గ్రామానికి విద్యార్థిని సి పుష్పలత కు ప్రొఫెసర్ పిఎన్ దామోదరం ఎండోమెంట్ మెమోరియల్ అవార్డు జె ఎన్ టి యు అనంతపురం ఎంటెక్లో స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ లో టాపర్గా వచ్చిన సి పుష్పలతకు గోల్డ్ మెడల్ ఆదివారం ప్రధానం చేయడం జరిగింది. వ్యవసాయదారిత కుటుంబమైన సి పుష్పలత చిన్నప్పటి నుంచి చదువులో ఉన్నతంగా రాణిస్తూ ఉండేది ఆమె ప్రతిభను గుర్తించి ఉన్నత చదువులకై తాము కష్టించి కూలి పనులు చేసి అమ్మాయిని చదివించామని తల్లి దండ్రులు చెప్పారు. 10 వ తరగతి వరకు దండపల్లి ప్రభుత్వం ఉన్నత పాఠశాల లో చదువు కున్నదని అక్కడ స్కూల్ టాపర్ గా నిలిచిందని తెలిపారు. ఇంటర్మీడియట్ గంగవరం లోని సాయి శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ నందు, అక్కడ నుంచి బి టెక్ కు చిత్తూరు లోని సీతమ్మ కళాశాల నందు విద్య అభ్యశించి ఎం టెక్ కు జె ఎన్ టి యు లో చేర్చడం జరిగిందన్నారు. పుష్పలతను ఈరోజు గోల్డ్ మెడల్ తో స్టేజ్పై చూడడం మాకు పట్టలేని సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పుష్పలత తల్లిదండ్రులు సి కొండయ్య లక్ష్మీదేవి తెలియజేశారు. తమ గ్రామ అమ్మాయికి ఈ విధంగా అవార్డు రావడం మాకందరికీ సంతోషంగా ఉందని ఈ సందర్భంగా గ్రామస్తులు కూడా అభినందనలు తెలియజేశారు.

# ప్రజలకు భరోసాగా నిలిచేది జనసేన : స్రవంతి రెడ్డి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం, కేపీ అగ్రహారం గ్రామంలో జనం కోసం జనసేన కార్యక్రమం ( భవిష్యత్తు గ్యారెంటీ) జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మరియు సతీమణి స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీలోని అంశాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఉన్నతి కోసం తపించి వారి కోసం పని చేసే నాయకుడు జనసేన అధ్యకులు పవన్ కళ్యాణ్, సగటు మనిషి కోసం ఆలోచించి భరోసాగా నిలిచే పార్టీ జనసేన అని తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో బతుకులేదని, బతకలేమని 24 లక్షల మంది వలస వెళ్లిపోయారనీ, ఇది కచ్చితంగా ప్రభుత్వ పాలన వైఫల్యమే అన్నారు. ఇతర రాష్ట్రాలకు, ప్రాంతాలకు వలసలు వెళ్లినవారిలో అత్యధికులు బడుగు జీవులు, కష్టాన్ని నమ్ముకున్న రైతులే అనేది వాస్తవమని గ్రహించాలి అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలు మౌలిక వసతులు, సౌకర్యాలు కోరుకుంటున్నారు. కడుపు నింపే ఉపాధి, వైద్యం, విద్య అడుగు తున్నారు అంటే వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలకు కనీస సౌకర్యాలు, వసతులు కూడా అందలేదని అర్థమవుతోందని తెలిపారు. 10 సంవత్సరాల క్రితం రాష్ట్రం విడిపోయినపుడు మేధావులు, నిపుణులు ఆంధ్రప్రదేశ్ కు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. 972 కిలోమీటర్ల సుదీర్ఘమైన తీరంతో పాటు సారవంతమైన నేల కలగలిపిన రాష్ట్రం కావడంతో అభివృద్ధి చెందడం చాలా సులభమని చెప్పారు. అయితే వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, పాలన లోపాల వల్ల రాష్ట్రం అన్ని విధాలా వెనక్కు వెళ్లిపోయింది. పరిశ్రమలు రాక, ఉపాధి లేక యువశక్తి నిర్వీర్యం అయిపోయింది. టీడీపీ ప్రభుత్వంలో మొదలుపెట్టిన రాజధానిని కూడా వెనక్కునెట్టారు. అవినీతి విచ్చలవిడిగా పెరిగి రాష్ట్రంలో దోపిడీ పెరిగిపోయింది. కరవు, తుపాన్ల ధాటితో రాష్ట్రం విలవిల్లాడింది. అన్ని రంగాలను నాశనం చేసి ఇథియోపియా దేశం తరహాలో వైసీపీ రాష్ట్రాన్ని తయారు చేసింది. రాష్ట్రంలో దోపిడీ, దౌర్జన్యం, బీభత్సం, అవినీతి తప్ప మరేం లేదు. పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గాల్లో ఉన్న ప్రజలు, రాష్ట్రంలో ఉన్న ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలని, 2024లో ఖచ్చితంగా జనరల్జక పాలన తీసుకొస్తారని తెలియజేశారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తయారుచేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఇదివరలో నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే కూడా చేయలేని అభివృద్ధి పనులు కులాలకతీతంగా, మతాలకతీతంగా, ప్రాంత బేదాభిప్రాయం లేకుండా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, మండల ఉపాధ్యక్షులు విజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శులు రాఘవ, నరేష్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ కేతేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి లోకేష్, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు మనోహర్, కార్యదర్శి రుద్ర, వెదురుకుప్పం మండల ఉపాధ్యక్షులు మునిరత్నం శెట్టి, వెదురు కుప్పం మండల కార్యదర్శి బెనర్జీ, కార్వేటి నగర్ మండల కార్యదర్శి నాదముని, కొట్టార్వేడు గ్రామపంచాయతీ అధ్యక్షులు వినోద్, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నామలై, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు బాల వరదయ్య, శ్రీనివాసులు, గోపాల్, జన సైనికులు పాల్గొన్నారు.

## బీసీ నాయకులు సన్మానం



**కార్వేటి నగరం( మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం కేశవ కుప్పం గ్రామానికి చెందిన బీసీ సంఘర్షణ సమితి నాయకుడు అన్నా రామచంద్ర యాదవ్ నూతన సంవత్సర పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రాజు మాణిక్ రెడ్డి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ చెందును సన్మానించిన ప్రవాసాంధ్రులు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** బెంగళూరు నగరంలో ఆదివారం నిర్వహించిన గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ వి ఎం థామస్ పరిచయ వేదిక కార్యక్రమంలోఎన్నారై కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చెందును ప్రవాసాంధ్రులు ఘనంగా సన్మానించి సత్కరించారు. బెంగళూరులో స్థిరపడిన ప్రవాసాంధ్రులు తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయనున్నట్లు వారు తెలిపారు. డాక్టర్ వి ఎం థామస్ ఆత్మీయ పరిచయ వేదిక కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావడం అభినందనీయమన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా బాలసుబ్రమణ్యం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగనూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బాలసుబ్రమణ్యం ను ఆదివారం ఏకగ్రీవంగా ఆర్యవైశ్య సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యంను మూడవసారి సంఘ అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ, సంఘ సభ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఇండ్లు కు విద్యుత్ లైట్లు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం బొమ్మేపల్లి పంచాయతీ కొత్త ఇండ్లు గ్రామానికి స్థానిక సర్పంచ్ చొక్కా గోవిందయ్య ఆదివారం విద్యుత్ లైటులను ఏర్పాటు చేశారు. ప్రతి విద్యుత్ పోలుకు వీధిలైట్లను అమర్చినట్లు సర్పంచ్ తెలిపారు. పంచాయతీలోని అన్ని గ్రామాలకు వీధిలైట్లను అమర్చనున్నట్లు సర్పంచ్ తెలిపారు

## నేడే గ్రామపంచాయతీ కార్యాలయం చెరువులు చేపల వేలం పాట

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చెరువుల చాపల వేలంపాట సోమవారం మధ్యాహ్నం 3:30 గంటలకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని పంచాయతి ఈవో మణి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ వేలం పాటలు పాల్గొనేవారు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. చేపల చెరువులు లీజు 1433 ఫసలి సంబందించి బాహిరంగ వేలము నిర్వహించబడును.

# నరేన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**చౌడేపల్లి (మేజర్ న్యూస్)**

జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని జయ వారాహి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ . గుండ్లూరు సురేంద్ర బాబు మరియు స్విమ్స్ ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజమణి సహకారంతో"నరేన్ ఫౌండేషన్" వారి ఆధ్వర్యంలో చౌడేపల్లి మండలం పందిళ్ళపల్లి పంచాయతీ బాల సముద్రం గ్రామం నందు "ఉచిత మెగా వైద్య శిబిరం" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యం. వెంకట్రమణ రాజు మరియు వారి సతీమణి చంద్రవదన, యం. ప్రదీప్ రాజు మరియు వారి సతీమణి విజయలక్ష్మి , సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 500 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవపరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరేన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా? జి. సురేంద్ర బాబు మాట్లాడుతూ సమాజానికి తమ వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ ఫౌండేషన్ స్థాపించబడిందని, ఉచిత వైద్య సహాయంతో పాటు ఆర్థికంగా వెనకబడిన ప్రతిభ కలిగినటువంటి విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా ఉచిత ఉపకార వేతనాలను కూడా అందిస్తున్నామని, భవిష్యత్తులో ఇలాంటి సేవలు ఇలాగే కొనసాగిస్తామని భరోసా కల్పించారు. నిష్ణాతులైన ఇరవై మంది వైద్యులు ఈ ఆరోగ్య శిబిరంలో వారి సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేన్ ఫౌండేషన్ అధ్యక్షులు జి. తులసీరామ్, కోశాధికారి నరేష్ బాబు, కార్యదర్శి ఎ. సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు రవీంద్రబాబు, జాయింట్ సెక్రటరీ మోహన్ కుమార్, మణి, బాల సుబ్రమణ్యం, భాను ప్రకాష్, దేవేంద్ర, డా. పవన్, రంజిత్, నాగేంద్ర, గణేష్, పీతాంబరం, సుధాకర్ మరియు తదితర వైద్య బృందం పాల్గొన్నారు.

## చిన్న వయసులోనే పంచాయతీ ప్రజల మన్ననలు పొందుతున్న శంకం పల్లి పంచాయతీ వైసీపీ కన్వీనర్ అనిల్ కుమార్




**పాకాల మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా పాకాల మండలం శంకం పల్లి పంచాయతీ ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వైసిపి నాయకుడు పంచాయతీ కన్వీనర్ అనిల్ కుమార్ పంచాయితీ నాది అనే దృక్పథంతో శంఖంపల్లిని అభివృద్ధి పరిచే విధంగా ముందడుగు వేస్తున్నారు ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న దారిని తక్కువ టైంలోనే పరిష్కరించి దారిని ఏర్పాటు చేయడం జరిగింది ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎన్ని రాజకీయ నాయకులు వచ్చిన ఏమీ చేయలేని ఆనాడు పరిస్థితి కానీ దృఢ సంకల్పంతో ముందుకు పోయి దారిని ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. దీని కనుగుణంగా చంద్రగిరి ఎమ్మెల్యే మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో సమస్యను సానుకూలంగా మలుచుకొని అందరికీ ప్రయోజనం కల్పించే విధంగా కృషి చేసిన ఘనత మోహిత్ రెడ్డికి దక్కిందని అనిల్ కుమార్ పేర్కొన్నారు చిన్న వయసులోనే అందరి మన్ననలు పొంది పదిమందికి ఉపయోగపడే విధంగా పనులు చేస్తున్నారని ప్రజల గుండెల్లో మోహిత్ రెడ్డి నాటుకుపోతున్నాడని అనిల్ పేర్కొన్నారు శంఖంపల్లిని అన్ని కోణాల్లో పర్యవేక్షించి అభివృద్ధికి కృషి చేస్తానని అనిల్ పేర్కొన్నారు పంచాయతీలో ఉండే ప్రతి కుటుంబం నా కుటుంబం అనే నినాదంతో ముందుకు పోతానని అనిల్ కుమార్ పేర్కొన్నారు ఈ విధంగా అభివృద్ధి పథంలోకి నడవాలంటే ప్రగతి పథంలోకి పయనించాలంటే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యకలాపాలు చేసుకోవచ్చని అనిల్ కుమార్ పేర్కొన్నారు

## నంది, జాతీయ సేవారత్న పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్**



వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తూన్న ప్రముఖులను గుర్తించి వారికి ఈ నెల 21న నంది, జాతీయ సేవారత్న పురస్కారాల ప్రధానం చేయనున్నట్లు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ తెలిపారు. ఆదివారం ఈ మేరకు ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ 4వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈ నెల 21న ఆదివారం పురస్కారాల ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, అలంకరణ, ఇంద్రజాలం, క్రీడలు, నటన, కవిత్వం, వైద్యం, వాస్తు, జాతకాలు, సామాజిక సేవలు, జానపద గీతాలు మొదలగు రంగాల్లోని వారికి మరియు కవులు, కళాకారులు, సంఘ సంస్కర్తలు, సినిమా, టీవీ కళాకారులు, దర్శకులు, నిర్మాతలు, రంగస్థల కళాకారులు, గాయనీ గాయకులు, సంగీత నృత్య కళాకారులు, విద్య, వైద్యం, న్యాయవాద, ఫ్యాషన్ డిజైనింగ్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఇతర రంగాలకు చెందిన విశిష్ట వక్తులు తమ పూర్తి వివరాలతో దరఖాస్తులను ఈనెల 12వ తేదీలోగా మొబైల్ నంబర్ 9705313061 కు వాట్సాప్ చేయాలని తెలియజేశారు.

## నేడే ఆర్ కె వి ఆర్ బి పేట పంచాయతీలో చెరువుల వేలం పాట

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**

కార్వేటి నగరం మండలం ఆర్ కె వి బి పేట గ్రామపంచాయతీ సోమవారం ఉదయం 11:30 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అన్నూరు చెరువు (స్థానికంగా తుమ్మలచెరువు) మరియు పెద్దక్కమ్మ చెరువులకు సంబంధించిన చేపల చెరువు వేలం నిర్వహించబడునని గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి తెలపడం జరిగింది. ఆసక్తి గలవారు పాల్గొనగలరు. హెచ్చుపాటుదారులు నగదు మొత్తము తక్షణమే గ్రామపంచాయతీకి జమ చేయవలెనని తెలిపారు.

# ఆహ్లాద భరితంగా శ్రీ విద్యానికేతన్ స్పోర్ట్స్








**చంద్రగిరి,మేజర్ న్యూస్ :** శ్రీ విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మరియు మోహన్ బాబు యూనివర్శిటీ యొక్క అద్భుతమైన ఉత్తేజకరమైన 31 వార్షిక స్పోర్ట్స్ మీట్ శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి కొరియోగ్రాఫర్, నిర్మాత, నటుడు మరియు చలనచిత్ర దర్శకుడు శ్రీ ప్రభుదేవ సుందరం అధ్యక్షత వహించారు, గౌరవ కులపతి డాక్టర్ మోహన్ బాబు, ప్రో ఛాన్సలర్ శ్రీ మంచు విష్ణు. అన్ని సంస్థల అధిపతులు మరియు విద్యార్థులు ఈ సందర్భంగా విపరీతమైన ఉత్సాహాన్ని మరియు ఉత్సాహాన్ని జోడించారు. ఈక్వెస్ట్రియన్‌లపై పిరమిడ్‌లు, హెూప్స్ మరియు ఫీట్‌లను ప్రదర్శిస్తూ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. బ్యాండ్ ప్రదర్శన, మార్చ్ పాస్ట్ మరియు పేరెంట్-ట్రాక్ ఈవెంట్‌లు ప్రదర్శనకు అభిరుచిని జోడించాయి. డ్యాన్స్ షో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. వివిధ క్రీడల విజేతలకు ముఖ్య అతిథి, ఎంబీయూ ఛాన్సలర్ మరియు ప్రో ఛాన్సలర్ చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు. ముఖ్య అతిథి తన ప్రసంగంలో విద్యార్థుల జీవితంలో క్రీడలు, ఆటల ప్రాముఖ్యతపై మాట్లాడారు. ఇంత అద్భుతంగా ప్రదర్శించిన విద్యార్థులను, సిబ్బందిని ఎంబీయూ ఛాన్సలర్ అభినందించారు.

## ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కు పాదం

**- కట్టుదిట్టమైన కార్యాచరణపై ప్రత్యేక దృష్టి**

**- బిట్ సిస్టమ్ పెంపుతో నిరంతరం నిఘా వ్యవస్థ ఏర్పాటు**




**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**

ఎర్రచందనం అక్రమ రవాణా పై ఉక్కు పాదంతో కట్టుదిట్టమైన కార్యచరణ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి అన్నారు ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే చర్యలలో భాగంగా కల్యాణి డ్యామ్, శ్రీవారి మెట్టు ప్రాంతాల్లో గల పులిబోనుతో పాటు అక్రమ రవాణాను అరికట్టడానికి ఏర్పాటు చేసిన పోలీస్ ఔట్ పోస్టులను, జిల్లా ఎస్పీ పి పరమేశ్వర రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టి అటవీ ప్రాంతాలలో ప్రస్తుతం అమలవుతున్న విధి విధానాల పట్ల అరా తీశారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకునే సమయంలో పాటించవలసిన మెలకువలను వివరించారు. ఈ ప్రాంతంలో నిత్యం వన్యప్రాణులు సంచరిస్తుంటాయి, కాబట్టి విధి నిర్వహణలో నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. అదే సమయంలో విష పురుగుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. గత సంవత్సర కాలంలో ఎర్రచందనం అక్రమ రావాణాపై ఉక్కు పాదం మోపి నిఘా పెంచడం ద్వారా 15 కేసులు నమోదు చేసి 76 మందిని అరెస్టు చేసి వారి నుంచి సుమారు రూ.10 కోట్ల విలువ గల 19,298 కేజీలు 975 దుంగలను, 34 వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే 597 మంది పాత నేరస్తులపై ఎర్రచందనం హిస్టరీ షీట్లు తెరిచి వారిపై నిఘా ఉంచి కట్టడి చేస్తున్నామన్నారు. జిల్లా ప్రజలకు అక్రమ రవాణా కు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే తమకు దగ్గరలోని పోలీసులకు లేదా డయల్ 100 కు సంప్రదించి సమాచారాన్ని అందించి భారత పౌరుడిగా జాతీయ సంపద ఎర్రచందనంను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి డిఎస్పీలు యశ్వంత్, రవీంద్రారెడ్డి, సాయుధ దళం స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**: కమిషనర్ హరిత**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



నగరపాలక సంస్థ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ హరిత ఒక ప్రకటనలో కోరారు. 50 వార్డులలో 65 వాలంటీర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. దరఖాస్తుదారుడు తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో నివాసితులై ఉండి,10వ తరగతి పాసై ఉండాలని తెలిపారు. వాలంటీర్ల పోస్టుల భర్తీలో 50శాతం మహిళలకు కేటాయించబడుతుందని తెలిపారు. ఈ నెల 16వ తేదీ లోపు వెబ్ సైట్ నందు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు 18న ఇంటర్వ్యూ నిర్వహించి, 19న జాయినింగ్ ఆర్డర్లు ఇవ్వబడుతుందని, ఎంపికైన వాలంటీరుకు గౌరవ వేతనంగా నెలకు ఐదు వేల రూపాయలు ఇవ్వబడునని తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

**కల్లూరు మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ Dist v211a లో ఉన్నటువంటి 30 క్లబ్బులకు సంబంధించిన ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరలకు మరియు జోన్ చైర్మన్ క్యాబినెట్ ట్రెజరర్ క్యాబినెట్ సెక్రటరీ వైస్ గవర్నర్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ మరియు గవర్నర్ లకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ హెచ్ఎస్ నాగభూషణ గారి చేతుల మీదుగా అందరికీ ప్రమాణ స్వీకారం ఉత్సవాన్ని పీలేరు ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు నిర్వహించడమైనది ఈ సందర్భంగా 2024 గవర్నర్ సోమిశెట్టి సురేష్ బాబు గారు dist V211A లో ఉన్నటువంటి అన్ని క్లబ్బులను ఉన్నత స్థితికి తీసుకువెళతానని మరియు ఇప్పుడు ఉన్న క్లబ్బులనే కాకుండా ఇంకా ఐదు క్లబ్బులను కూడా ఏర్పాటు చేస్తామని సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తెలియజేయడం జరిగింది.



మదనపల్లికి చెందిన పులిరాజా ఆనంద్ గారికి క్యాబినెట్ సెక్రటరీగా వైస్ గవర్నర్స్ నగేష్ , పామిడి నాగరాజా, ఆమూరి మహీధర్ క్యాబినెట్ ట్రెజరర్ గా ఐపీసీ వాణి రమేష్, రమ్య రమేష్, తేజ రీజియన్ సెక్రెటరీ గా పామిడి జయచంద్ర, పశుపర్తి బాలాజీ , నాగేంద్ర జోన్ చైర్పర్సన్ గా జుటూరు అరవింద్ , నరేంద్ర ,సకల రమేష్,అరూరు రామ్మూర్తి డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ గా చిత్తూరు బదరీ నాథ్ లక్ష్మీనారాయణ అనంత మహేష్ ,లక్ష్మీపతి అశోక్ పీలేరు కు చెందిన చెందిన తులసి కృష్ణ, భరత్, హరి ప్రసాద్, గణపతి చెంగయ మొదలగు వారికి డిస్టిక్ ఆఫీసర్లుగా నియామక పత్రాలను జారీ చేయడం జరిగినది. మరియు జిల్లాలోని 23 క్లబ్బుల ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ల రావడం జరిగినది ఈ కార్యక్రమానికి హెూమ్ క్లబ్ గా వాసవి క్లబ్ గ్రేటర్ అన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది.

బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి జిల్లాలు చైర్మన్ గా

## బొల్లినేని, పలువురు అభినందనలు



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మహిళా డిగ్రీ కాలేజీలో చిత్తూరు తిరుపతి జిల్లాలు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కమిటీ ఎన్నికలలో ప్రముఖ పారిశ్రామికవేత్త, రాచగున్నేరి మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడును నాలుగు సంవత్సరాలు పాటు అసోసియేషన్ చైర్మన్ గా ఏకగ్రీవంగా అసోసియేషన్ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జగన్నాథం నాయుడు మాట్లాడుతూ నామీద విశ్వాసం ఉంచి నాకు బాల్ బ్యాడ్మింటన్ సభ్యులు క్రీడాకారులు నాకు అప్పగించిన పదవికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ న్యాయం చేస్తానని ఈ నాలుగు సంవత్సరాలలో ఈ రెండు జిల్లాలు నుండి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను మంచి ఉన్నత స్థాయికి తీసుకువచ్చేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చైర్మన్, వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్మాకు భయపడని అంగన్వాడీలు

## కళ్ళుకు గంతలతో నిరసన



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** తాము స్కీం వర్కర్లుమనీ, మాకు ఎస్మా చట్టం వర్తిం చందని శ్రీకాళహస్తి నియోజకవర్గం అంగన్వాడీలు అన్నారు. అయినా ప్రభుత్వం మాపై ఎస్మాస్త్రాన్ని ప్రయోగించినా భయపడే ది లేదని స్పష్టం చేశారు. తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఏఐటి యు, ఎఐటియుసి అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో అంగన్వా డీలు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం 27 వరోజుకు చేరుకుం ది. ఈ సందర్భంగా అంగన్వాడీలు కళ్ళుకు నల్ల గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. హర్యానాలో అంగన్వాడీల 65 రోజులు సమ్మె అనంతరం ప్రభుత్వం దిగొచ్చిందనీ, వారి స్ఫూర్తి గా ఏపీలో కూడా అంగన్వాడీలు సమ్మెను ముందుకు తీసుకెళ్తా మని అంగన్వాడీ నాయకులు రేవతి చెప్పారు. సిఐటియూ నాయ కులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, రాజా, అంగ న్వాడి నాయకులు పుష్ప, సౌజన్య, సక్కుభాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### విక్రమ్ టెన్నిస్ టోర్నమెంట్‌కి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీ వి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం విక్రమ్ టెన్నిస్ అకాడమీ ఆధ్వ ర్యంలో రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జ్ వై రామకృష్ణ అధ్యక్షత నిర్వహించిన ఆల్ ఇండియా సీనియర్ నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ కి ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీ వి నాయుడు , మాజీ ఎమ్మెల్యే ముని రామయ్య, గురు దశరథన్ మాజీ స్కిట్ కళాశాల చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విక్రమ్ ఎడ్యుకేషనల్ అకాడెమీ వారు చేస్తున్న సేవలు అభినందనీయం, శ్రీకాళహస్తి లో యువత టెన్నిస్ లో నేషనల్ స్థాయిలో పోటీ పడే అవకాశాలు కల్పించడం, అలాగే ప్రజలకి ఆరోగ్యాన్ని అందించే కార్యక్రమా లు అభినందనీయం, పూర్తి స్థాయి మద్దతు ఈ సంస్థ నాయుడు మద్దతు వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఆర్ ప్రసాద్, విక్రమ్ టెన్నిస్ అకాడమీ అధినేత డాక్టర్ చంద్రశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యక్రమంలో కోట వినుత చంద్రబాబు

### శ్రీకాళహస్తిలో జనసేన సిద్ధం




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణం నియోజకవర్గం పరిధి మండల, పట్టణ, బూత్ కమిటీ సభ్యులు 1,500 మందితో శ్రీకాళహస్తి పట్టణం రోటరీ క్లబ్‌లో సమావేశం ఏర్పాటు చేశారు, రానున్న ఎన్ని కల్లో గ్రామ స్థాయిలో ఎన్నికల్లో ఎలాంటి వ్యూహాలుతో ముందుకు వెళ్లాలి అని దిశ నిర్దేశం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి 50 ఓట్లుకి ఒక జనసేన వాలంటీర్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పంచాయతీ స్థాయిలో 10 మందితో కూడిన పంచాయతీ కోఆర్డి నేటర్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రానున్న 2 నెలలు ప్రతి జనసైనికుడు అహర్నిశలు కష్టపడాలని , చివరి ఓటర్ కూడా మిస్ అవ్వకుండా బూత్‌లో ఓటు వేసే విధంగా ఒక టీం స్పిరిట్ తో సమన్వయంతో పని చెయ్యాలని కోరారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి అందించే దిశగా జనసేన పార్టీ నిలబడ్డ ప్రతి దగ్గర అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేలుగా గెలిపిస్తే ప్రతి జనసైని కుడు కోరిక నెరవేరుతుందని తెలిపారు. పార్టీ కోసం పని చేసే ప్రతి జనసైనికుడుని పవన్ కళ్యాణ్ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారని. అధికార పార్టీ చేసే దౌర్జన్యాలు ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు. ప్రతి ఓటరు వద్దకి వెళ్లి ఈ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం ఆవశ్యకత వివరించి ప్రతి ఓటు జనసేనకి పడేట్టు కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, కిరణ్ కుమార్ రామిశెట్టి, తోట గణేష్, పేట చంద్ర శేఖర్, చిన్నతోట నాగరాజు, భాగ్య లక్ష్మి, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, మండల ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ,కమిటీ సభ్యులు, పంచాయతీ, బూత్ కమిటీ సభ్యులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# సంక్షేమ సారథి సిఎం జగన్

### - బియ్యపు మధు సుధన్ రెడ్డి
### - మన ప్రభుత్వానికి మళ్లీ పట్టం కడుదాం



**రేణిగుంట, మేజర్ న్యూస్:** అవ్వా తాతలకు మూడు వేల రూపాయలకు వరకు పెన్షన్ పెంచుతామని చెప్పిన నాయకుడు సీఎం వైఎస్ జగన్. ఎన్నికల ముందు చెప్పాడు ఇప్పుడు చేశాడు అని శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసుదన్ రెడ్డి అన్నారు. ఆదివారం రేణిగుంట ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జరిగిన వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రంలో పాల్గొన్న ఆయన "వైయస్సార్ పెన్షన్ కానుక" కార్యక్రమం నిర్వహించి జగనన్న పెంచిన 3000/- పెన్షన్లు అలాగే కొత్తగా వచ్చిన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ....2019 ఎన్నికల ముందు 3,468, కిలో మీటర్లు పాదయాత్ర చేసి, అవ్వా తాతలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న వ్యక్తి సిఎం వైఎస్ జగన్ అని నాలుగున్నర సంవత్సరాల పరిపాలనా కాలంలో లక్షల కోట్లు కూడా పేద ప్రజలకు ఇచ్చిన ధీరోదాత్తుడు అలాగే ఎక్కడ కూడా లంచాలు లేవు, జన్మభూమి కమిటీలు లేవు, రాజకీయ కక్ష సాధింపు లేదు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడమే జగనన్న ధ్యేయం నాడు ప్రజా సంకల్పయాత్రలో ఆంధ్ర రాష్ట్రంలో అవ్వతాతలు పడుతున్న కష్టాలను చూసి మీ అందరికీ కోసం దశల వారీగా పెన్షన్‌ను రూ.3 వేలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారు జగనన్న.అందులో భాగంగానే సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రోజే రూ.2,250కు పెంచుతూ తొలి సంతకం చేసినట్లు గుర్తుచేశారు.అప్ తర్వాత రూ.2,500,2,750 అలాగే నేడు రూ.3,000కు పెంచామని తెలిపారు.నాడు పెన్షన్ తీసుకోవాలంటే లబ్దిదారుడు మరణిస్తేనే కొత్త పెన్షన్ మంజూరు అయ్యేది కానీ నేడు అర్హత ఉన్న ప్రతి లబ్దిదారుడి గడపకు నేరుగా పెన్షన్ అందిస్తున్నారు జగనన్న పేద ప్రజలకు మంచి చేస్తుంటే చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని అడ్డంకులు సృష్టిస్తూ సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఇన్చార్జ్ బియ్యపు పవిత్ర రెడ్డి, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి సంధ్యారాణి, సర్పంచ్ నగేష్ పట్టణ ప్రభాకర్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఆసన్ సాహెబ్ పలువురు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎం.ఆర్ ఎంటర్ప్రైజెస్ అధ్వర్యంలో జాబ్ మేళా - లోకేష్ రెడ్డి



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయ సమీపంలో ఉన్న పలు ప్రముఖ కంపెనీలలో నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలను ఎం ఆర్ ఎంటర్ప్రైజెస్ అధ్వర్యంలో నేటి నుండి ఈ నెల తొమ్మిదో తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని లోకేష్ రెడ్డి ఆదివారము పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించి విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్మీడియట్ వయస్సు:19నుండి 25లోపల ఉన్న వారికి జీతం :12000/–నుండి 15000/– ఇస్తూ, బస్సు మరియు భోజన సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఈ నంబర్లను, 9704459538, 7975523308 సంప్రదిస్తూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### శివయ్య సేవలో సినీ ప్రముఖులు రాఘవేంద్రరావు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు సినీ ప్రముఖులు రాఘవేంద్రరావు విచ్చేశారు, వారికి శ్రీకాళహస్తి నియోజ క వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సూచన మేరకు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెంచయ్య నాయుడు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాట్లు చేసి వారికి తీర్థప్రసాదాలు అందించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎస్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం

## ఉచిత కంటి పరీక్షా శిబిరము



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**
చౌడేపల్లి ఓల్డ్ స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ 1977-78 వారి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారిచే చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నేడు కంటి పరీక్ష శిబిరము ఏర్పాటు చేయడమైనది. ఈ శిబిరం లో దాదాపు 560 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. అందులో 160 మందిని ఉచిత కంటి ఆపరేషన్కు ఎంపిక చేసినట్లు డాక్టర్లు తెలియజేశారు. ఎంపిక కాబడిన వారిని ఈరోజు సాయంత్రం శంకర కంటి ఆసుపత్రి ప్రత్యేక బస్సులలో బెంగళూరుకి తీసుకొని వెళ్లి అక్కడ కంటి ఆపరేషన్ చేయించి ఉచిత రవాణా భోజన సదుపాయం కల్పించి తిరిగి పంపనున్నట్లు చౌడేపల్లి ఓల్డ్ స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గిరిధర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుంగ నాగరాజా, మస్తాన్, వెంకటరెడ్డి, వాసుదేవయ్య, వెంకటరమణారెడ్డి, సుబ్రమణ్యం ,బసవరాజు, సాహెబ్ పీర్, వెంకటరెడ్డి, మరియు చౌడేపల్లి ఓల్డ్ స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కాణిపాకం వినాయక స్వామి సేవలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మండలి అధ్యక్షులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభుగా వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కాపు సంఘ చైర్మన్ అడపాల శేషగిరిరావు స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం శ్రీ వరసిధి వినాయక స్వామివారి దేవస్థానం అధికారులు మరియు బాలా గౌడ్, తేజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థినిలకు గోల్డ్ మెడల్



**గంగవరం, మేజర్ న్యూస్:**
పలమనేరు సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో చదివిన ఇద్దరు విద్యార్థినులు గోల్డ్ మెడల్స్ నుసాధించారని కళాశాల యాజమాన్యం ఎం వి ఆర్ రెడ్డి,కిషోర్,ప్రమోద్ లు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ దండపల్లి గ్రామానికి చెందిన కొండయ్య కుమార్తె సి పుష్పలత అను విద్యార్థిని ఎం.టెక్ నందు టాపర్ గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. అలాగే కాపల్లి జరవారిపల్లి కి చెందిన శ్రీరాములు రెడ్డి కుమార్తె జయశ్రీ బీటెక్ నందు జె ఎన్ టీ యు పులివెందుల లో ప్రథమ స్థానంలో నిలిచి ఈనెల ఆరవ తేదీన శనివారం అనంతపురం జేఎన్టీయూ లో జరిగిన గోల్డ్ మెడల్ 13వ వార్షికోత్సవంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ భాష చేతుల మీదగా ఈ ఇరువురు గోల్డ్ మెడల్స్ ను అందుకున్నారు. పలమనేరు చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థినులు సాధించిన ఈ అసాధారణ ప్రతిభను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. వీరిని ప్రేరణగా తీసుకొని మిగిలిన విద్యార్థులందరూ మంచి ఉన్నతికి చేరాలని ఆకాంక్షించారు.

# ఐక్యతతో దళితుల హక్కులు సాధిద్దాం : వక్తలు పిలుపు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
దళితులంతా ఐక్యతతో హక్కులను సాధించుకోవాలని, తద్వారా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పలువురు వక్తలు పిలుపు నిచ్చారు. దళిత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ అధ్వర్యంలో ఆదివారం ఎస్వీయూనివర్శిటీ శ్రీనివాస ఆగటోరియంలో దళితుల సమావేశం నిర్వహించారు. ముందు బాలాజీ కాలనీలోని అంబేద్కర్ భవన్ నుంచి యూనివర్శిటీ వరకు, చేపట్టి అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి వక్తలు విశ్రాంతి జడ్జి పి.గుర్రప్ప, డీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.రామమూర్తి, చిటిడి ఎస్సీ ఎంప్లాయిస్ సంఘ నేత ఎం. ప్రసాద్వు, ప్రొఫెసర్ సుధాకరయ్య, పంచాయితీరాజ్ ఇంజనీర్ దినకరమూర్తి



ప్రసంగించారు. రాజ్యాంగ పరంగా దళితులకు అందాల్సిన హక్కులను సమగ్రంగా అందడం లేదని, వీటిని సమగ్రమంగా అందించి వారి అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ పుణ్యంతో దళితులకు ఓటు హక్కు లభించిందని, ఆయన ఆశయాల మేరకు ఓటు హక్కుతో రాజ్యాధికారం సాధించి అభివృద్ధి పథంలో పయనించాలని తెలిపారు. దళితలకు ఎస్సీ, ఎస్టీ సబ్, ప్లాన్ నిధులు ఖర్చు చేసిన వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. దళితులపై దాడులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను, రాజ్యాంగాన్ని 6వ తరగతి నుంచి పీజీ వరకు పాఠ్యాంశంగా పుస్తకాలలో చేర్చాలన్నారు. ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం అందించాలన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేసి బహుజనుల అభ్యున్నతికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 24 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున ఓఎస్-ఎస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ లక్షల రూపాయాలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సేవా సంఘ నేతలు శివాజి, సుధాకరయ్య, దళితులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో బాలిక దారుణ హత్య

**- బాలికను హత్యాచారం చేసి హత్య చేసారని బాధితులు ఆరోపణ**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:**







తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ఎం.కొంగరవారిపల్లె వద్ద జగనన్న కాలనీ సమయంలో అటవీప్రాంతంలో బాలిక దారుణ హత్యకు గురైంది. ఎం.కొంగరవారిపల్లె వద్ద తిరుపతి నియోజకవర్గంలోని లబ్దిదారులకు జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు ఇచ్చారు. అక్కడ నిర్మాణాలు చేపట్టడానికి సంబందిత కాంట్రాక్టర్ జార?ండ్ నుండి 20 మంది కార్మికులను రప్పించారు. అయితే కార్మికులలో రాజేష్ నాయక్ కుమార్తె సోనికుమారి(06) ఈనెల 2వ తేది కనిపించడం లేదని చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేసారు. బాలిక సోనీకుమారి(06)పై అసభ్యకరంగా ప్రవర్తించాడని జార?ండ్ కార్మికుడు బాలకిషోర్‌కు స్థానికులు దేహ శుద్ధి చేసి, పోలీసులకు అప్పగించారు. పోలీసులు అనుమానితుడు బాలకిషోర్ ను వదిలేసారు. దీంతో బాలకిషోర్ తన కుటుంబ సభ్యులతో పరారయ్యాడు. ఆదివారం పోలీసులు జగనన్న కాలనీ అటవీప్రాంతంలో గాలించడంతో సోనికుమారి మృత దేహం బయటపడింది. బాలిక తల్లిదండ్రులు పోలీసులపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

## జిల్లా వాలీబాల్ జట్టు ఎంపిక



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**
రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో రూరల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వాలీబాల్ జట్టును ఎంపిక చేసినట్లు ప్రధాన కార్యదర్శి ఆశ్వీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో అండర్- 16, అండర్- 19, సీనియర్ విభాగంలో వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అండర్ -16 విభాగంలో ఎస్. నబెల్, ఎస్.ఇర్ఫాన్, బి.జావీద్, వి.షమీవుల్లా, ఎన్.క్రాంతి చరణ్, సి.ఇర్ఫాన్, వై.యాసిన్, కె.రయాన్, పి.రౌనక్, ఎస్.దస్తగీర్, ఇ.పార్థు, కె.తనీష్, జి.జయ ప్రకాష్, కళ్యాణ్ రామ్, అండర్ -19 విభాగం లో పి.ఎమ్.డి ఖలీద్, ఎస్.వాసు, ఇ.ఉదయ్ కిరణ్, ఎమ్.ఒబులేష్, కె. హర్షవర్ధన్ టి.అష్రఫ్, టి.షాహిద్, పి.గురుదేవ్, కె.నాగ సుబ్రమణ్యం, ఆర్.రెడ్డి ప్రసాద్ లు ఎంపిక అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

## రొంపిచెర్ల మండల సర్వసభ్య సమావేశం

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**



ఈనెల 10వ తారీఖున మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి తెలిపారు. అన్ని శాఖల అధికారులకు మండలంలో జరిగిన అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా శాఖలో జరిగిన అభివృద్ధి పనుల నివేదికల ప్రతులను తీసుకొని అధికారులు సమావేశానికి హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయ ఉద్యోగులు హాజరు కావాలన్నారు.

## 18 న కాణిపాకం వరసిద్ధుని హుండీ లెక్కింపు

**ఐరాల,(మేజర్ న్యూస్)** ఈనెల 18 వతేది గురువారం ఉదయం 7 గంటలకు కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి హుండీ కానుకలను లెక్కింపు కార్యక్రమం స్వామివారి ఆస్థాన మండపంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు తెలిపారు. కావున ఆలయ సిబ్బంది, ఆలయ అధికార్లు బ్యాంక్ అధికార్లు సకాలంలో పాల్గొనాలని వారు కోరారు.

## ఐఐఈ పోస్టర్ ప్రజెంటేషన్లో మహిళా వర్సిటీకి మూడవ స్థానం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
ఇన్నోవేషన్, ఇంకుబేషన్, ఎంట్రప్రినాషిప్ పోస్టర్ ప్రజెంటేషన్ లో మహిళా విశ్వవిద్యాలయానికి మూడో స్థానం లభించిందని వర్సిటీ ఉపకులపతి ఆచార్య డీ.భారతి తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ సెల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఏ ఐ సి టి ఈ కేఎల్ యూనివర్సిటీ, సంయుక్తంగా ఇన్నోవేటివ్ భారత్ ఐఐసీ రీజినల్ మీట్ 2023 ను విజయవాడలో నిర్వహించారు. ఇందులో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మెంబర్స్ డాక్టర్ జి.లత అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎంబీఏ విభాగం, డాక్టర్ ఏ.సువర్ణ లత, అసిస్టెంట్ ప్రొఫెసర్, బయో సైన్స్ అండ్ సిరికల్చర్ డిపార్ట్మెంట్ వారు ఈ కాంపిటీషన్ లో ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ ఏంట్రాప్రినార్షిప్, పోస్టర్ ప్రెసెంటేషన్లో మూడవ బహుమతి గ్రహీతగా నిలిచారు. ఈ సందర్భంగా మహిళా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డి భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ రజనీ, ఎస్ పి యం వి వి ఐఐసీ కన్వీనర్ ఆచార్య జి రజితను డాక్టర్ జి.లతా, డాక్టర్ ఏ సువర్ణలతను అభినందించారు.

## 25 న కాణిపాకం ఆలయ ట్రస్టుబోర్డు సమావేశం

**ఐరాల,(మేజర్ న్యూస్)**
ఈనెల 25 న కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయ ట్రస్టుబోర్డు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు ఒకప్రకటనలో తెలిపారు.

## కాణిపాకం గణనాధుని సేవలో శ్రీకాళహస్తి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మెన్ శ్రీనివాసులు

**ఐరాల,(మేజర్ న్యూస్)**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని శ్రీకాళహస్తి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ సూపర్ డెంట్ , వాసు, అర్చకులు,వేదపండితులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు.అనంతరం వారికి ఆలయ అశ్వరచన మండపంలో వెడపండితులచే అశ్వరచన చేసిన అనంతరం వారికి ఆలయ సూపర్ డెంట్ చేతులు మీదుగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు.శేషవస్త్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో, టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం వినాయకునికి రూ: 1 లక్ష విరాళం

**ఐరాల, (మేజర్ న్యూస్)**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి నిత్య అన్నదానం ట్రస్ట్ కి 1,00,116 రూపాయాలు ను కరీంనగర్ కు చెందిన సత్యనారాయణ, కుటుంబ సమేతంగా కలిసి ఆదివారం విరాళంగా ఆలయ సూపర్ డెంట్ వాసు చేతులుమీదగా అందజేశారు. ఈ విరాళా దాతలకు. ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ పి.బాబు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన కులాన్ని ప్రేమిద్దాం... ఇతర కులాలను గౌరవిద్దాం

**- కాపులు పెద్దన్నయ్య పాత్ర పోషించాలి**
**- కులాలను కలిపే విధానంతోనే రాజ్యాధికారం సాధ్యం**
**- జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి, మేజర్ న్యూస్ :**
కులాలను కలిపే విధానంతోనే రాజ్యాధికారం సాధ్యమని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఉద్ఘాటించారు. బుధవారం "బాస్" కార్యాలయంలో జరిగిన కాపు సంక్షేమ సేన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తిరుపతి జిల్లాలో వివిధ పదవుల్లో నియమితులైన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపులు పెద్దన్నయ్య పాత్ర పోషించాలన్నారు. అన్ని సామాజిక వర్గాలను కలుపుకుపోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ కులాన్ని ప్రేమించాలని, ఇతర కులాలను గౌరవించాలన్నారు. అన్ని సామాజిక వర్గాల్లో ఉన్న మంచిని చూసి నేర్చుకోవాలన్నారు. ఏ కులాన్నీ ద్వేషించవద్దు, దూషించవద్దన్నారు. పదేళ్ల ముందు ఒక్కడిగా ప్రధానమంత్రి పక్క కూర్చున్న పవన్ కళ్యాణ్... పదేళ్ల తరువాత బలమైన శక్తిగా ఎదిగి మళ్లీ అదే ప్రధాన మంత్రి పక్కన కూర్చున్నారన్నారు. సాక్షాత్తు ప్రధాన మంత్రే పవన్ కళ్యాణ్ ను సోదరుడుగా సంబోధించడం సంతోషించదగ్గ విషయమన్నారు. రాజ్యాధికారం చూడని సామాజిక వర్గాలను అధికారంలో కూర్చో బెట్టేందుకు కాపులు పెద్దన్నయ్య పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

రాబోయే ఎన్నికల్లో కీలకమైన పాత్ర పోషించేది యువత అనీ రెండు పార్టీలను ఒక్క చేత్తో



పైకెత్తిన వ్యక్తి పవన్ కళ్యాణ్ గారని రాష్ట్రంలో అనేక సమస్యలపై పోరాడిన వ్యక్తి పవన్ కళ్యాణ్ గారు, జనసేన ,టీడీపీ పార్టీల గెలుపు రేపు ప్రజల గెలుపుగా భావించాలని రాష్ట్రానికి ఆశయం,అభివృద్ధికి రెండూ అవసరం అని , నిస్వార్థ ఆలోచనలతో కలిన వారు పవన్ కళ్యాణ్, చంద్రబాబులు అనీ , రాబోయే ఎన్నికలు కీలకమని ఏ పని ఉన్నా ఈ 3 నెలలు దృఢ సంకల్పంతో కృషి చేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కాపు సంక్షేమ సేన, బత్తిన మధు బాబు , రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ ఆనంద్, తిరుపతి ఇంచార్జి కిరణ్ రాయల్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టీడీపీ నాయకులు ఊక విజయ్ కుమార్, కోడూరు బాలసుబ్రణ్యం, బీజేపీ నాయకులు చామంచి శ్రీనివాస్, సోమల సురేష్, క్రికెట్ విజయ్, ముని సుబ్రహ్మణ్యం,జనసేన రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణి, రాయలసీమ మహిళా కోఆర్డినేటర్ ఆకుల వునజ, చంద్రగిరి పాయింట్ అఫ్ కాంటాక్ట్ ఇంచార్జ్ దేవర మనోహర్, గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య, %ఖూా% తిరుపతి జిల్లా అధ్యక్షులు,హిమవంతు రాయల్ ,తిరుపతి జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకట రాయల్ తిరుపతి జిల్లా కార్యదర్శి కాకర్ల హేమంత్ , తిరుపతి నగర అధ్యక్షుడు వంశి , జిల్లా కార్యదర్శి బాటసారి, తిరుపతి నగర కార్యదర్శి పురుషోత్తం , తిరుపతి జిల్లా కార్యదర్శి హరికృష్ణ మహిళల నాయకులు, తిరుపతి నగర నాయకులు పార్థు, లక్ష్మి, కోకిల, కిరణ్ కుమార్, రవి, మనోజ్ కుమార్, గౌస్, మోహిత్ అర్బన్ అధ్యక్షులు జనసేన సాయి,తదితరులు పాల్గొన్నారు.